# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 268 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం10-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




సీఎం రేసులో రేవంత్ కు పోటీగా మరో ఇద్దరు



ఏపీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

## బెడిసికొట్టిన శాంతి చర్చలు.. పాకిస్థాన్‌పై ఆఫ్ఘనిస్థాన్ ఫైర్

ఖతార్, టర్కీ మధ్యవర్తిత్వంలో ఇస్తాంబుల్‌లో జరిగిన భేటీ




పాకిస్థాన్ బాధ్యతారహితంగా వ్యవహరించిందన్న తాలిబన్లు

టీటీపీ ఉగ్రవాదులకు తాలిబన్లు ఆశ్రయం ఇస్తున్నారని పాక్ ఆరోపణ

చర్చలు విఫలమవడంతో సరిహద్దు

## ఎన్నికల్లో మునిగిపోవడానికి ప్రాక్టీస్ చేస్తున్నారు

చేపల వేట కోసం చెరువులోకి దిగిన రాహుల్ గాంధీ.. ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు




బెగుసరాయ్ జిల్లాలో మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగిన రాహుల్ గాంధీ

మత్స్యకారులతో కలిసి చేపలు పట్టి, అనంతరం సరదాగా ఈత కొట్టిన అగ్రనేత

## భారత కుబేరుల ఉదారత.. రూ. 10,380 కోట్లు విరాళం..



దాతృత్వంలో మరోసారి శివ్ నాడార్ టాప్

దాతృత్వంలో మరోసారి శివ్ నాడార్ అగ్రస్థానం



## చొరబాటుదారుల పేరుతో ముస్లింలను కించపరుస్తున్నారు

- అది మీ వైఫల్యమే... మోదీ, నితీశ్ బాధ్యత వహించాలి
- దేశంలోకి చొరబాటుదారులు వస్తుంటే అది ప్రభుత్వ వైఫల్యమేనని వ్యాఖ్య
- విభజన సమయంలో సీమాంచల్ ముస్లింలు భారత్‌నే ఎంచుకున్నారన్న ఒవైసీ

# ఈసారి లక్ష లక్ష్యంగా
# పార్టీ నేతలు

- ★కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య తీవ్ర పోటీ
- ★లక్ష ఓట్ల లక్ష్యమే జూబ్లీహిల్స్ గెలుపు!
- ★లక్ష ఓట్లు సాధిస్తేనే గెలుపు సాధ్యమని అంచనాలు
- ★గెలుపోటముల లెక్కల్లో మునిగితేలుతున్న అన్ని పార్టీల అభ్యర్థులు



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కోసం అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీల నుంచి హేమాహేమీలైన రాష్ట్ర నేతలు గల్లీలు, బస్తీల్లో తిరుగుతున్నారు. వందల సంఖ్యల్లో పెద్ద నేతలు తమ ఇళ్ల ముందుకు వస్తుండటం చూసి ప్రజలు ఆశ్చర్య పోతున్నారు. ప్రతి ఒక్క ఓటు కోసం ఎంతో ఆరాటపడుతున్నారు. ఏ ఒక్క ఓటూ ప్రత్యర్థికి పోవద్దని భావిస్తున్నారు.

ఇంతకీ, జూబ్లీ'హిల్స్'ను ఎక్కాలంటే ఎన్ని ఓట్లు రావాలో అవలోకిస్తే.. ప్రస్తుతం జరగనున్న ఉప ఎన్నికలో అర్హులైన ఓటర్లు దాదాపు 4 లక్షల మంది ఉన్నారు. మిగతా.. 2లో

ప్రజల దృష్టి మరల్చేందుకే నాపై

## రేవంత్ రెడ్డి ఆరోపణలు

- ఎన్నికల హామీల అమలులో రేవంత్ విఫలమయ్యారన్న కిషన్ రెడ్డి
- హైకమాండ్‌కు భయపడే కేసీఆర్‌పై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణ
- తెలంగాణ అభివృద్ధిపై చర్చకు రావాలని రేవంత్, కేసీఆర్‌కు సవాల్



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే ప్రజల దృష్టిని మరల్చడానికి తనపైన, బీజేపీపైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మిగతా.. 2లో

అనంతపురం జిల్లాకు

## రుణపడి ఉంటాం

### టీడీపీతోనే బీసీలకు రాజకీయ స్వాతంత్ర్యం.. కురుబ సోదరులను గుండెల్లో పెట్టుకుంటాం

- టీడీపీకి అండగా నిలిచిన కురుబ సోదరులను మరువమన్న మంత్రి
- కనకదాస జయంతిని అధికారికంగా రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని ప్రకటన
- కళ్యాణదుర్గంలో భక్త కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించిన లోకేశ్
- భైరవానితిప్ప ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత టీడీపీదేనని హామీ
- పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ నెరవేరుస్తామని స్పష్టీకరణ



అమరావతి: టీడీపీకి అండగా నిలిచిన కురుబ సోదరులను ఎప్పటికీ మరువబోమని, వారిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. భక్త కనకదాస 538వ జయంతిని పురస్కరించుకుని కళ్యాణదుర్గంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్త కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం లోకేశ్ ప్రసంగించారు. తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఇకపై కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా మిగతా.. 2లో

## ఏపీలో 1,150 లాయర్ల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున సాయం

- మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు ఏపీ ప్రభుత్వం అండ
- 1,150 కుటుంబాలకు రూ. 46 కోట్ల నిధుల విడుదల
- అర్హుల జాబితాతో రెండు జీవోలను జారీ చేసిన న్యాయశాఖ
- ఏపీ అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ కింద నిధుల కేటాయింపు

రిజర్వ్ ఫారెస్ట్ వాచ్ టవర్ నుంచి

# అటవీ ప్రాంతం పరిశీలన

### కాలినడకన మామండూరు అడవుల్లో తిరిగిన మంత్రి పవన్ కల్యాణ్...

- ★అడవిలో 4 కిలోమీటర్లకు పైగా ప్రయాణం, 2 కిలోమీటర్ల కాలినడక
- ★ఎర్రచందనం, అరుదైన మొక్కల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్న పవన్
- ★ఎర్రచందనం స్మగ్లింగ్, నిరోధక చర్యలపై అధికారులతో సమీక్ష
- ★గుంటి మడుగు వాగు వద్ద కూర్చుని పరిసరాలను ఆసక్తిగా గమనించిన వైనం



అమరావతి: ఏపీ ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. శనివారం నాడు తిరుపతి జిల్లాలోని మామండూరు అటవీ ప్రాంతాన్ని ఆయన సందర్శించి, అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. అటవీ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన నేరుగా అడవిలోకి వెళ్లి పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పర్యటనలో భాగంగా పవన్ కల్యాణ్ అటవీ మార్గంలో నాలుగు కిలోమీటర్లకు పైగా ప్రయాణించారు. మిగతా.. 2లో

## పార్లమెంట్ శీతాకాల సమావేశాల తేదీలు ఖరారు..

- రాష్ట్రపతి ఆమోదం
- డిసెంబర్ 1 నుంచి 19 వరకు సెషన్ నిర్వహణ
- ప్రభుత్వ ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం
- ఫలప్రదమైన చర్చ జరగాలని ఆశిస్తున్నట్లు కిరణ్ రిజిజు ట్వీట్



ఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. ఈ తేదీలను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' ద్వారా ప్రకటిస్తూ, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేలా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మిగతా.. 2లో



సీఎం రేవంత్ భాష

## వీధి రౌడీలా ఉంది

కవిత తీవ్ర విమర్శలు

- ఫీజు బకాయిలు చెల్లించకుండా బెదిరింపులా అని కవిత ఫైర్
- కాలేజీ యాజమాన్యాల తాట తీస్తాననడం దారుణమని విమర్శ
- మాట తప్పింది మీరు, బంద్‌కు కారణమూ మీరేనని ఆరోపణ

## నాలుగు కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించిన మోదీ..!

- వారణాసిలో నాలుగు కొత్త వందే భారత్ రైళ్ల ప్రారంభం
- ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా పచ్చజెండా
- బెంగళూరు, ఖజురహో, సహరాన్‌పూర్, ఢిల్లీకి కొత్త సర్వీసులు
- ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం, కనెక్టివిటీయే లక్ష్యం
- కీలక మార్గాల్లో గణనీయంగా తగ్గనున్న ప్రయాణ సమయం



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన పార్లమెంటరీ నియోజకవర్గమైన ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుంచి నాలుగు కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. బనారస్ రైల్వే స్టేషన్‌లో జరిగిన మిగతా.. 2లో

## అనంతపురం జిల్లాకు రుణపడి ఉంటాం

మొదటి పేజి తరువాయి

కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహిస్తున్నామని, ఇది తన జీవితంలో మరిచిపోలేని రోజని అన్నారు.

పాదయాత్ర హామీలు నెరవేరుస్తాం

తన యువగళం పాదయాత్రలో కురుబ సోదరుల సమస్యలను దగ్గర నుంచి చూశానని, వారి కోరిక మేరకే కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించామని లోకేశ్ గుర్తుచేశారు. కురుబల ఆరాధ్య దైవమైన బీరప్ప గుడులను టీటీడీ సహకారంతో నిర్మిస్తామని, పూజారులకు గౌరవ వేతనం అందించేందుకు త్వరలోనే జీవో విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిలిచిపోయిన కురుబ కమ్యూనిటీ భవనాలను రాబోయే 12 నెలల్లో పూర్తి చేస్తామన్నారు. గొర్రెల పెంపకందారుల కోసం షెడ్ల నిర్మాణం, బీమా సౌకర్యం, దాణా, మేత భూముల సమస్యలను పరిష్కరించి వారి ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

అనంతపురం జిల్లాకు రుణపడి ఉంటాం

టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలు పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్నారని, టీడీపీ అంటేనే బీసీల పార్టీ అని లోకేశ్ అన్నారు. ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు తమ కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్‌ను మూడుసార్లు, హరికృష్ణను ఒకసారి, బాలకృష్ణను మూడుసార్లు గెలిపించిన ఘనత ఈ జిల్లాదేనని గుర్తు చేసుకున్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భైరవానితిప్ప ప్రాజెక్టును టీడీపీ ప్రభుత్వమే పూర్తి చేస్తుందని హామీ ఇచ్చారు. పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, జిల్లాలో హార్టికల్చర్‌కు చేయూతనిచ్చి తలసరి ఆదాయంలో రాష్ట్రంలో మూడో స్థానానికి తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా జిల్లాలో సేవలందిస్తున్న ఆర్డీటీ సంస్థ లైసెన్సు పునరుద్ధరణకు కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు.

టీడీపీతోనే కురుబలకు రాజకీయ గుర్తింపు

టీడీపీ హయాంలోనే కురుబ సామాజిక వర్గానికి రాజకీయంగా, ఆర్థికంగా స్వాతంత్ర్యం వచ్చిందని లోకేశ్ అన్నారు. కురుబ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.300 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఎస్.రామచంద్ర రెడ్డి, బీకే పార్థసారధి, నేటి మంత్రులు సవిత, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు వంటి ఎందరో కురుబ నేతలను టీడీపీ ప్రోత్సహించిందని వివరించారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో చీకటి పాలన చూశామని, బీసీలపై దాడులు జరిగాయని విమర్శించారు. అందుకే ప్రజలు కూటమి ప్రభుత్వానికి 94 శాతం సీట్లతో చారిత్రక విజయాన్ని అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కురుబ సవిత, పయ్యావుల కేశవ్, ఎంపీలు పార్థసారధి, బస్తిపాటి నాగరాజు, అంబికా లక్ష్మీనారాయణ, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, కురుబ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రిజర్వ్ ఫారెస్ట్ వాచ్ టవర్ నుంచి అటవీ ప్రాంతం పరిశీలన

మొదటి పేజి తరువాయి

అనంతరం వాహనం దిగి దాదాపు రెండు కిలోమీటర్ల మేర కాలినడకన అడవి లోపలికి వెళ్లారు. దారి పొడవునా ప్రతి చెట్టును, మొక్కను ఆసక్తిగా గమనిస్తూ అటవీ శాఖ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎర్రచందనం, అంకుడు, తెల్లమద్ది, వెదురుతో పాటు కేవలం శేషాచలం అడవుల్లో మాత్రమే కనిపించే అరుదైన వృక్ష జాతుల గురించి ఆరా తీశారు. అనంతరం నేపిరయర్ రిజర్వ్ ఫారెస్ట్ వద్ద ఉన్న వాచ్ టవర్ ఎక్కి మొత్తం అటవీ ప్రాంతాన్ని వీక్షించారు. వెలిగొండ, శేషాచలం అటవీ సరిహద్దులు, స్వర్ణముఖి నది ఉద్భవించే ప్రాంతం వంటి భౌగోళిక అంశాలపై అధికారులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. పర్యటనలో భాగంగా గుంటి మడుగు వాగు వద్ద కాసేపు కూర్చుని, అక్కడి ప్రశాంత వాతావరణాన్ని, పరిసరాలను తిలకించారు. వాగుకు ఇరువైపులా ఉన్న చెట్ల రకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలో ప్రధాన సమస్యగా ఉన్న ఎర్రచందనం స్మగ్లింగ్‌పై మంత్రి దృష్టి సారించారు. స్మగ్లింగ్‌ను అరికట్టడానికి చేపడుతున్న చర్యలు, టాస్క్‌ఫోర్స్ పనితీరు, అటవీ సిబ్బంది నిర్వహిస్తున్న కూంబింగ్ ఆపరేషన్ల గురించి అధికారులతో సమీక్షించారు. సిబ్బంది ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకుని, వారికి పలు సూచనలు చేశారు. మామండూరు అటవీ ప్రాంతాన్ని సందర్శించిన సందర్భంగా అక్కడ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఇక, తిరుపతి జిల్లా మంగళంలో అటవీ శాఖకు చెందిన ఎర్ర చందనం గొడౌన్ ను కూడా పరిశీలించారు. 8 గోడౌన్లలో ఉన్న ఎర్రచందనం లాట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ, బి. సీ, నాన్ గ్రేడ్ ల వారీగా దుంగల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి గోడౌన్ లో రికార్డులు పరిశీలించారు. ప్రతి ఎర్ర చందనం దుంగకి ప్రత్యేక బార్ కోడింగ్, లైవ్ ట్రాకింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని, పట్టుబడిన దగ్గర నుంచి అమ్ముడుపోయే వరకు ఒక్క దుంగ కూడా మిస్ అవకూడదని అటవీశాఖ అధికారులను ఆదేశించారు.

## ఈసారి లక్ష లక్ష్యంగా పార్టీ నేతలు

మొదటి పేజి తరువాయి

నగరంలో ఎప్పుడు ఎన్నిక జరిగినా పోలింగ్ శాతం తక్కువగా ఉంటోంది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ 50 శాతానికంటే తక్కువ పోలింగే నమోదైంది. ఈసారి పార్టీల ప్రయత్నాలతో ఎక్కువ పోలింగ్ జరుగుతుందనుకున్నా 50 శాతం పోలింగ్ నమోదైతే 2 లక్షల ఓట్లన్న మాట. వాటిల్లో సగం అంటే లక్ష ఓట్లు వచ్చిన అభ్యర్థి గెలుపు ఖాయమే. ఓట్లు ఎక్కువగా చీలి అందరు అభ్యర్థులు గట్టి పోటీ ఇస్తే 50 వేలు వచ్చినా ఆశ్చర్యం లేదు. మొత్తం మీద లక్ష ఓట్లు పొందడం ఇప్పుడు కీలకం. గత ఎన్నికల సరళి చూసినా 50 వేల ఓట్లు దాటిన అభ్యర్థులే గెలిచారు. నియోజకవర్గం ఏర్పడ్డాక తొలి ఎన్నికలో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి విష్ణువర్ధన్‌రెడ్డికి దాదాపు 54 వేల ఓట్లు, మలి ఎన్నికలో గెలిచిన గోపీనాథ్‌కు దాదాపు 51 వేల ఓట్లే వచ్చాయి. ఆ తర్వాతి ఎన్నికల్లో ఓట్లు పెరిగే కొద్దీ మెజార్టీ పెరిగింది. మూడు పర్యాయాలు గెలిచిన గోపీనాథ్ 2014లో టీడీపీ నుంచి పోటీ చేసి గెలిచారు. తర్వాత రెండు పర్యాయాలు బీఆర్ఎస్ నుంచి గెలిచారు. విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచారు. ఇక గత ఎన్నికల్లో గోపీనాథ్‌కు 80 వేల ఓట్లు రావడంతో..సునీతకు ఈసారి లక్ష లక్ష్యంగా ఆ పార్టీ నేతలు పనిచేస్తున్నారు.

టఫ్ ఫైట్ .. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య పోటీ తీవ్రంగా ఉండటంతో ఏ పార్టీ గెలుస్తుందో ఎవరూ చెప్పలేకపోతున్నారు. ఎవరి గెలుపైనా నేరోగానే అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో రెండు పార్టీలూ ఒక్క ఓటును కూడా ఎంతో కీలకంగా భావిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ నుంచి ప్రస్తుతం అధికారంలో ఉన్నవారు, బీఆర్ఎస్ నుంచి మాజీలైన మంత్రులు, కార్పొరేషన్ల చైర్మన్లతో పాటు రెండు పార్టీల్లోని తాజా, మాజీ ఎమ్మెల్యేలు, తదితరులు వందల సంఖ్యలో గల్లీ, బస్తీ, కాలనీ అనే తేడా లేకుండా ఇల్లిల్లూ ఒక్కసారి కాదు రెండు మూడు పర్యాయాలు తిరుగుతున్నారు. అంతేకాదు. కులాలు, వర్గాలు, మతాల వారీగానూ గంపగుత్త ఓట్ల కోసం వెంపర్లాడుతున్నారు. ఎంత డబ్బు వెదజల్లడానికైనా వెనుకాడటం లేరనే ప్రచారం జరుగుతోంది.

| ఎన్నిక | ఓటర్లు | పోలింగ్ శాతం | విజేత | ఓట్లు(శాతం) |
|---|---|---|---|---|
| 2009 | 259416 | 52.76 | పి. విష్ణువర్ధన్‌రెడి | 54,519 (39.8) |
| 2014 | 329522 | 50.18 | ఎం.గోపీనాథ్ | 50,898 (31.0) |
| 2018 | 341537 | 45.59 | ఎం.గోపీనాథ్ | 68,979 (44.8) |
| 2023 | 385265 | 47.49 | ఎం.గోపీనాథ్ | 80,549 (43.94) |
| 2025 | 401365 | ? | ?? | ??? |

సంపన్న ప్రాంతం కాదు

గతంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలో భాగంగా ఉన్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం 2008 డీలిమిటేషన్‌తో ఏర్పడింది. తొలిసారిగా 2009లో ఎన్నికలు జరిగాయి. జూబ్లీహిల్స్ అనగానే సంపన్న ప్రాంతమనే గుర్తుకొస్తుంది. కానీ, సంపన్న ప్రాంతాల కంటే పేద ప్రాంతాలే ఎక్కువ. ఉన్నతవర్గాల ప్రజలు, సినీ ప్రముఖులు, వ్యాపారవేత్తలు ఉండే ప్రాంతాలు ఈ నియోజకవర్గంలోనే అనుకుంటారు కానీ. వారంతా ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో ఎక్కువగా ఉన్నారు. డీలిమిటేషన్ సందర్భంగా రాజకీయ కారణాలు కావచ్చు. ఇతరత్రా కావచ్చు కానీ ఈ నియోజకవర్గమే గందరగోళంగా ఉంది. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, రోడ్‌నెంబర్ 36, ఫిల్మ్‌నగర్ వంటి ప్రాంతాలు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉంటాయనే అనుకుంటారు. కానీ అవి ఈ నియోజకవర్గంలో లేవు. నియోజకవర్గం షేక్‌పేట నుంచి గోల్కొండ దాకా విస్తరించి ఉండటంతో నియోజకవర్గ సరిహద్దులు అధికారులకు తప్ప సామాన్యులకు అర్థం కావు. సినీపరిశ్రమలో పనిచేసే జూనియర్ ఆర్టిస్టులు, కార్మికులు, తదితరులుండే యూసుఫ్‌గూడ, బోరబండ వంటి ప్రాంతాలు మాత్రం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే ఉన్నాయి. ఇక నియోజకవర్గంలోని దాదాపు 24 శాతం మైనార్టీ ఓటర్లు అభ్యర్థుల గెలుపు ఓటములను శాసించే పరిస్థితిలో ఉన్నారు.

అయోమయంగా సర్వేలు ... ఇక వివిధ చానళ్లు, యూట్యూబ్ సంస్థల సర్వేలూ ప్రజల్లో గందరగోళం రేపుతున్నాయి. వాటిని సైతం నమ్మే పరిస్థితి లేదంటున్నారు. చివరి వరకు అన్నింటినీ మనీ మేనేజ్ చేస్తుందంటున్నారు. పోలింగ్ నాటినుంచే మొదలయ్యే అవినీతితో గెలిచేవారెవరైనా..ఏ మేరకు నీతిమంతులుగా మిగులుతారో కాలమే సమాధానం చెబుతుంది.

ఓట్ షేరింగ్ ఇలా..

పోలైన ఓట్లలో గెలిచిన అభ్యర్థులకు తొలి రెండు ఎన్నికల కంటే, మలి రెండు ఎన్నికల్లో ఓట్ల శాతం పెరిగింది. 2014లో గోపీనాథ్‌కు కేవలం 31 శాతం ఓట్లు రాగా, 2023కు దాదాపు 44 శాతానికి పెరిగింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు లక్ష ఓట్లు వస్తే (పోలింగ్ శాతం భారీగా పెరిగినా) గెలుస్తారన్నమాట. కానీ, కనిపిస్తున్న పోటీ తీవ్రత దృష్ట్యా అన్ని కూడా అవసరం కాబోదని కొందరు లెక్కలేస్తున్నారు.

## పార్లమెంట్ శీతాకాల సమావేశాల తేదీలు ఖరారు..

మొదటి పేజి తరువాయి

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఫలప్రదమైన, అర్థవంతమైన చర్చలు జరగాలని ఆశిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న అత్యంత క్లుప్తమైన శీతాకాల సమావేశాల్లో ఇది ఒకటి కావడం గమనార్హం. గతేడాది శీతాకాల సమావేశాలు నవంబర్ 25న ప్రారంభమై డిసెంబర్ 20న ముగిశాయి. 26 రోజుల వ్యవధిలో లోక్‌సభ 20 సార్లు, రాజ్యసభ 19 సార్లు సమావేశమయ్యాయి. ఆ సెషన్‌లో లోక్‌సభ ఉత్పాదకత 54.5 శాతంగా, రాజ్యసభ ఉత్పాదకత 40 శాతంగా నమోదైంది. అప్పుడు ఐదు బిల్లులను ప్రవేశపెట్టగా, 'భారతీయ వాయుయాన్ విధేయక్ 2024' బిల్లును ఉభయ సభలు ఆమోదించాయి. ఇటీవల జరిగిన వర్షాకాల సమావేశాలు జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు 21 రోజుల పాటు జరిగాయి. ఆ సమావేశాల్లో తరచూ అంతరాయాలు ఏర్పడటంతో ఉభయ సభల్లో ఉత్పాదకత గణనీయంగా తగ్గింది. లోక్‌సభ కేవలం 31 శాతం, రాజ్యసభ 38.8 శాతం ఉత్పాదకతను మాత్రమే నమోదు చేశాయి. ఆ సెషన్‌లో 15 బిల్లులు చట్టరూపం దాల్చాయి.

## నాలుగు కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించిన మోదీ..!

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమంలో బనారస్-ఖజురహో, లక్నో-సహరాన్‌పూర్, ఫిరోజ్‌పూర్-ఢిల్లీ, ఎర్నాకుళం-బెంగళూరు మార్గాల్లో ఈ కొత్త సెమీ-హైస్పీడ్ రైలు సర్వీసులను ఆయన జాతికి అంకితం చేశారు. ఈ ప్రారంభోత్సవం అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ వందే భారత్ రైళు దేశంలో కనెక్టివిటీని మెరుగుపరచడమే కాకుండా, ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తాయని తెలిపారు. "వందే భారత్, నమో భారత్, అమృత్ భారత్ వంటి రైళ్లు భారతీయ రైల్వేలో ఒక నవశకానికి పునాదులు వేస్తున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక ప్రగతిలో మౌలిక సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తాయని, భారత్ కూడా అదే మార్గంలో వేగంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.

కొత్త రూట్ల వివరాలు:

బనారస్-ఖజురహో: ఈ రైలు వారణాసి, ప్రయాగ్‌రాజ్, చిత్రకూట్ వంటి పుణ్యక్షేత్రాలను యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన ఖజురహోతో కలుపుతుంది. దీనివల్ల ప్రస్తుతం ప్రత్యేక రైళ్లలో పడుతున్న సమయం కన్నా 2 గంటల 40 నిమిషాలు ఆదా అవుతుందని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. లక్నో-సహరాన్‌పూర్: ఈ మార్గంలో ప్రయాణ సమయం సుమారు గంట వరకు తగ్గనుంది. లక్నో, బరేలీ, మొరాదాబాద్, సహరాన్‌పూర్ ప్రయాణికులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. పవిత్ర నగరమైన హరిద్వార్‌కు వెళ్లేవారికి కూడా ఇది సౌకర్యంగా ఉంటుందని అధికారులు వివరించారు. ఫిరోజ్‌పూర్-ఢిల్లీ: పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్, పాటియాలా వంటి కీలక నగరాలను దేశ రాజధాని ఢిల్లీతో వేగంగా అనుసంధానించే ఈ రైలు, ప్రయాణ సమయాన్ని 6 గంటల 40 నిమిషాలకు తగ్గిస్తుంది. సరిహద్దు ప్రాంతాల్లో వాణిజ్యం, పర్యాటకం, ఉపాధి అవకాశాలను పెంచడానికి ఈ సర్వీస్ దోహదపడుతుందని కేంద్రం పేర్కొంది. ఎర్నాకుళం-బెంగళూరు: దేశంలోని రెండు ప్రధాన ఐటీ, వాణిజ్య కేంద్రాలైన ఈ నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని ఈ వందే భారత్ రైలు 2 గంటలకు పైగా తగ్గిస్తుంది. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య ఆర్థిక కార్యకలాపాలు, పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడనుంది.

## ప్రజల దృష్టి మరల్చేందుకే నాపై రేవంత్ రెడ్డి ఆరోపణలు

ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు? ఆ హామీలను ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలి. ఆ విషయం పక్కన పెట్టి బీఆర్ఎస్, బీజేపీ కలిసిపోయాయని నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. గతంలో ఎన్నికల సమయంలోనూ రేవంత్ రెడ్డి ఇలాంటి తప్పుడు ప్రచారాలే చేశారు. నాపై ఎన్ని వ్యక్తిగత విమర్శలు చేసినా భయపడేది లేదు. తెలంగాణ అభివృద్ధి విషయంలో నాకు రేవంత్ సర్టిఫికెట్ అస్సలు అవసరం లేదు. ఈ రాష్ట్రానికి బీజేపీ ఏం చేసిందో ప్రజలకు స్పష్టంగా తెలుసు" అని కిషన్ రెడ్డి అన్నారు. తమది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మాదిరిగా అవినీతి, కుటుంబ పార్టీ కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం మాత్రమే బీజేపీకి తెలుసని, తమ పాలనపై ఇప్పటివరకు ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని గుర్తుచేశారు. ఫేక్ వీడియోలతో తమ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. "కాంగ్రెస్ హైకమాండ్‌కు భయపడి రేవంత్ రెడ్డి.. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణ అభివృద్ధిపై నేను చేసిన పనుల గురించి వివరణ వినే ధైర్యం కేసీఆర్‌కు, రేవంత్ రెడ్డికి ఉందా?" అని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైన 'ఫెయిల్యూర్ ప్రభుత్వం' అని ఆయన దుయ్యబట్టారు.

## 48 మంది ఎమ్మెల్యేలపై చంద్రబాబు సీరియస్

అమరావతి: ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెన్షన్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ వంటి కీలక కార్యక్రమాలకు హాజరుకాని 48 మంది ఎమ్మెల్యేల తీరుపై ఆయన సీరియస్‌గా స్పందించారు. ఈ విషయంలో ఏమాత్రం ఉపేక్షించవద్దని, సంబంధిత ఎమ్మెల్యేలందరికీ తక్షణమే నోటీసులు జారీ చేయాలని పార్టీ కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రజలతో మమేకమవుతూ, ప్రభుత్వ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందించే కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులు క్షేత్రస్థాయిలో చురుగ్గా పాల్గొన్నప్పుడే ప్రభుత్వ ఉద్దేశాలు నెరవేరతాయని, పాలనా వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులే ఇలాంటి కార్యక్రమాలకు దూరంగా ఉండటం సరికాదని హితవు పలికారు. ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరాలంటే ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అత్యంత కీలకమని, వారి నిర్లక్ష్యం వల్ల క్షేత్రస్థాయిలో ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని సీఎం పేర్కొన్నట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో, ప్రభుత్వ కార్యక్రమాలకు గైర్హాజరైన 48 మంది ఎమ్మెల్యేలకు పార్టీ కార్యాలయ సిబ్బంది త్వరలోనే నోటీసులు జారీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక... హైదరాబాద్ సీపీ కీలక ఆదేశాలు

హైదరాబాద్: జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉపఎన్నికను పురస్కరించుకుని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు వీలుగా నియోజకవర్గ వ్యాప్తంగా కఠిన ఆంక్షలు విధిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఉపఎన్నిక పోలింగ్ సందర్భంగా ఈ నెల 9వ తేదీ (ఆదివారం) సాయంత్రం 6 గంటల నుంచి 11వ తేదీ (మంగళవారం) సాయంత్రం 6 గంటల వరకు నియోజకవర్గం పరిధిలోని అన్ని మద్యం దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, క్లబ్బులను పూర్తిగా మూసివేయాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు జరగనున్న 14వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 15వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఈ ఆంక్షలు మళ్లీ అమల్లో ఉంటాయని వివరించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటంపై నిషేధం విధించారు. అదేవిధంగా, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై టపాసులు పేల్చడం, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం వంటి వాటిపై నిషేధం ఉంటుందని తెలిపారు. పోలీసు ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు.

## 'పేపర్‌లో మధ్యాహ్న భోజనమా'..! హృదయం ముక్కలైందన్న రాహుల్



ఢిల్లీ: మధ్యప్రదేశ్‌లో కొంతమంది చిన్నారులకు న్యూస్‌పేపర్‌లో మధ్యాహ్న భోజనం వడ్డించినట్లు కనిపిస్తున్న దృశ్యాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. ఇది చూసి తన హృదయం తల్లడిల్లిందన్నారు. ఇంత దయనీయ స్థితిలో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నందుకు అధికార నేతలు సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు. "మధ్యప్రదేశ్‌లో కొంతమంది చిన్నారులకు మధ్యాహ్న భోజనాన్ని న్యూస్‌పేపర్‌లో వడ్డిస్తున్నట్లు తెలుసుకుని నా హృదయం ముక్కలైంది. ఈ పిల్లలపైనే మన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది. కానీ, వారికి కనీస గౌరవం దక్కడం లేదు. అక్కడ అభివృద్ధి అంతా భ్రమే. వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకొని అధికారంలోకి వస్తున్నారు. ఇటువంటి దుర్భర స్థితిలో పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నందుకు అధికార నేతలు సిగ్గుపడాలి" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. శ్యోపూర్ జిల్లాలోని ఓ పాఠశాలలో ఈ వీడియో తీసినట్లు సమాచారం. ఈ వ్యవహారం కాస్త నెట్టింట వైరల్‌గా మారడంతో.. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌పై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలుస్తోంది. స్వయం సహాయక సిబ్బంది సేవలను నిలిపివేశారు. నెటిజన్లు దీన్ని ఖండించారు. మధ్యాహ్న భోజనం అనేది పిల్లల హక్కు అని పేర్కొన్నారు. పోషకాహారం పేరిట అనారోగ్యాన్ని వడ్డిస్తున్నారంటూ విమర్శించారు.

## బెడిసికొట్టిన శాంతి చర్చలు.. పాకిస్థాన్‌పై ఆఫ్ఘనిస్థాన్ ఫైర్

ఢిల్లీ: పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య నెలకొన్న సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించేందుకు జరిగిన శాంతి చర్చలు విఫలమయ్యాయి. ఖతార్, టర్కీ దేశాల మధ్యవర్తిత్వంలో ఇస్తాంబుల్‌లో రెండు రోజుల పాటు జరిగిన ఈ సమావేశాలు ఎటువంటి ఫలితం తేలకుండానే ముగిశాయి. చర్చలు విఫలమవడానికి పాకిస్థాన్ బాధ్యతారహిత వైఖరే కారణమని ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ పాలకులు తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో ఇరు దేశాల మధ్య ఘర్షణలు కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. శనివారం ఉదయం తాలిబన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేశారు. "ఈ చర్చల్లో పాకిస్థాన్ తన భద్రతా వైఫల్యాలన్నింటినీ ఆఫ్ఘనిస్థాన్‌పై నెట్టే ప్రయత్నం చేసింది. అదే సమయంలో ఆఫ్ఘన్ భద్రతకు గానీ, తమ సొంత భద్రతకు గానీ బాధ్యత వహించడానికి ఎలాంటి సుముఖత చూపలేదు. పాక్ అనుసరించిన బాధ్యతారహితమైన, సహకరించని వైఖరి వల్లే చర్చలు విఫలమయ్యాయి" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, పాకిస్థాన్ కూడా చర్చల్లో ఎలాంటి పురోగతి లేదని శుక్రవారమే అంగీకరించింది. అంతర్జాతీయ సమాజానికి ఇచ్చిన హామీ మేరకు తాలిబన్లు ఉగ్రవాదాన్ని అరికట్టడంలో విఫలమయ్యారని పాక్ ఆరోపిస్తోంది. ముఖ్యంగా, తమ దేశంలో అనేక దాడులకు పాల్పడుతున్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులకు ఆఫ్ఘన్ ప్రభుత్వం ఆశ్రయం కల్పిస్తోందని ఇస్లామాబాద్ ఆరోపిస్తోంది. అయితే ఈ ఆరోపణలను తాలిబన్లు ఖండించారు. ఏ దేశంపైనా దాడికి తమ భూభాగాన్ని ఉపయోగించుకోనివ్వబోమని, అదే సమయంలో తమ సార్వభౌమత్వానికి భంగం కలిగించే చర్యలను గట్టిగా ప్రతిఘటిస్తామని వారు స్పష్టం చేశారు. గత కొన్ని నెలలుగా ఇరు దేశాల సరిహద్దుల్లో ఘర్షణలు తీవ్రమయ్యాయి. అక్టోబర్ ప్రారంభం నుంచి జరిగిన దాడుల్లో ఆఫ్ఘన్ వైపు 50 మంది పౌరులు మరణించారని, 447 మంది గాయపడ్డారని ఐక్యరాజ్యసమితి తెలిపింది. మరోవైపు, తాలిబన్ల దాడుల్లో 23 మంది సైనికులు మరణించారని, 29 మంది గాయపడ్డారని పాక్ సైన్యం ప్రకటించింది. చర్చలు విఫలమవడంతో మధ్యవర్తిత్వం వహించిన ఖతార్, టర్కీలకు పాకిస్థాన్ కృతజ్ఞతలు తెలుపుతూనే, తమ ప్రజలను, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

## ఎన్నికల్లో మునిగిపోవడానికి ప్రాక్టీస్ చేస్తున్నారు

బీహార్: కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒకచోట మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగడంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. బీహార్ చేపలను చూడటానికి పెద్దపెద్దవారు వస్తున్నారని, ఎన్నికల్లో మునిగిపోవడానికి ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇటీవల బెగుసరాయ్ జిల్లాలో మత్స్యకారులతో కలిసి రాహుల్ గాంధీ చేపలు పట్టేందుకు వెళ్లారు. ఆయన వెంట మాజీ మంత్రి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు, ఉప ముఖ్యమంత్రి అభ్యర్థి ముకేశ్ సాహ్నీ కూడా ఉన్నారు. చేపలు పట్టేందుకు సాహ్నీ నీళ్లలోకి దిగి వల వేశారు. కాసేపటికి రాహుల్ గాంధీ కూడా నీళ్లలోకి దిగి మత్స్యకారులతో కలిసి చేపలు పట్టారు. సరదాగా ఈత కొట్టారు. ఈ సందర్భంగా జాలర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వారికి పలు హామీలు గుప్పించారు. వేట నిషేధిత కాలంలో మత్స్యకారుల కుటుంబాలకు రూ. 5 వేల చొప్పున ఆర్థిక సాయం, బీమా సదుపాయం, చేపల మార్కెట్ల ఏర్పాటు, మత్స్య సంపద కోసం జలవనరుల పునరుద్ధరణ వంటి హామీలు ఇచ్చారు.

## భారత కుబేరుల ఉదారత.. రూ. 10,380 కోట్లు విరాళం..

ఢిల్లీ: భారతదేశంలో అత్యంత ఉదారంగా విరాళాలు ఇచ్చే వారి జాబితా విడుదలైంది. ఎడెల్‌గివ్, హురూన్ ఇండియా తాజాగా విడుదల చేసిన 'ఫిలాంత్రపీ లిస్ట్ 2024-25'లో హెచ్‌సీఎల్ వ్యవస్థాపకుడు శివ్ నాడార్, ఆయన కుటుంబం మరోసారి అగ్రస్థానంలో నిలిచింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో వారు ఏకంగా రూ. 2,708 కోట్ల భారీ విరాళం అందించారు. ఇది సగటున రోజుకు రూ. 7.40 కోట్లతో సమానం. గత ఐదేళ్లలో శివ్ నాడార్ ఈ జాబితాలో చోటు దక్కించుకోవడం ఇది నాలుగోసారి.

శివ్ నాడార్ తర్వాత రెండో స్థానంలో ముకేశ్ అంబానీ

ఈ జాబితా ప్రకారం, 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 మధ్య దేశంలోని 191 మంది అత్యంత ధనవంతులు కలిసి మొత్తం రూ. 10,380 కోట్లను విరాళంగా అందించారు. ఇది గత మూడేళ్లతో పోలిస్తే 85 శాతం అధికం కావడం గమనార్హం. శివ్ నాడార్ తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ రూ. 626 కోట్లతో రెండో స్థానంలో, బజాజ్ ఫ్యామిలీ రూ. 446 కోట్లతో మూడో స్థానంలో నిలిచారు. అదానీ కుటుంబం రూ. 386 కోట్లు విరాళంగా ఇచ్చింది. కనీసం రూ. 5 కోట్లకు పైగా విరాళం అందించిన వారిని ఈ జాబితాలో చేర్చారు.

## ఏపీలో 1,150 లాయర్ల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున సాయం

అమరావతి: ఏపీ ప్రభుత్వం మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు అండగా నిలుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా మృతి చెందిన 1,150 మంది న్యాయవాదుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు రూ. 46 కోట్లను విడుదల చేసింది. ప్రతి కుటుంబానికి రూ. 4 లక్షల చొప్పున ఈ సాయం అందనుంది. ఈ మేరకు అర్హులైన న్యాయవాదుల జాబితాను ఖరారు చేస్తూ ప్రభుత్వం రెండు వేర్వేరు జీవోలను జారీ చేసింది. "ఏపీ అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ మ్యాచింగ్ గ్రాంట్" కింద ఈ నిధులను విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. మరణించిన న్యాయవాదికి సంబంధించిన నామినీకి ఈ ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిధుల పంపిణీకి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీ బార్ కౌన్సిల్ కార్యదర్శిని ప్రభుత్వం ఆదేశించింది. న్యాయశాఖ కార్యదర్శి గొట్టపు ప్రతిభా దేవి ఈ ఉత్తర్వులను జారీ చేశారు. వృత్తిలో కొనసాగుతూ దురదృష్టవశాత్తు మరణించిన న్యాయవాదుల కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఆర్థిక సాయం ఆ కుటుంబాలకు కొంత ఊరట కలిగిస్తుందని భావిస్తున్నారు.

## సీఎం రేవంత్ భాష వీధి రౌడీలా ఉంది

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలను "తాట తీస్తా, తొక్కుతా" అంటూ సీఎం హెచ్చరించడాన్ని ఆమె తప్పుబట్టారు. సీఎం వాడిన భాష వీధి రౌడీలు కూడా సిగ్గుపడేలా ఉందని ఘాటుగా విమర్శించారు. 'జనం బాట' కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన కవిత, హన్మకొండలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతోనే కాలేజీ యాజమాన్యాలు బంద్‌కు పిలుపునిచ్చాయి.

## చొరబాటుదారుల పేరుతో ముస్లింలను కించపరుస్తున్నారు

హైదరాబాద్: ప్రతిపక్షాలు చొరబాటుదారులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయన్న బీజేపీ ఆరోపణలను ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఒకవేళ దేశంలోకి చొరబాటుదారులు వస్తున్నారంటే, అది పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమేనని, ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నితీశ్ కుమార్ దీనికి బాధ్యత వహించాలని ఆయన అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశ పోలింగ్‌కు ముందు కిషన్‌గంజ్‌లో ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ముఖ్యమంత్రి మీవాడే, కేంద్ర హోంమంత్రి మీవాడే, ప్రధాని కూడా మీరే. మీ కళ్లెదుటే చొరబాటుదారులు ఎలా వస్తున్నారు? ఒకవేళ వారు వస్తున్నారంటే అది మీ పరిపాలనా వైఫల్యమే కదా? మీ చేతుల్లో బీఎస్ఎఫ్, సీమా సురక్షా బల్ ఉన్నాయి. అయినా చొరబాటులు జరుగుతున్నాయని మీరే ఆరోపిస్తున్నారు" అని ఒవైసీ ప్రభుత్వాన్ని నిలదీశారు. చొరబాటుదారుల ఆరోపణను తిప్పికొడుతూ, "ఇక్కడేమైనా బంగారు గనులు దొరికాయా? లేక చమురు నిక్షేపాలు బయటపడ్డాయా? ప్రజలు గుంపులు గుంపులుగా వలస రావడానికి? సీమాంచల్ ప్రాంత ముస్లింలు దేశ విభజన సమయంలో బంగ్లాదేశ్‌కు వెళ్లకుండా భారత్‌నే తమ దేశంగా ఎంచుకున్నారు. వారిని ఇప్పుడు చొరబాటుదారులు అని నిందిస్తున్నారు.న్నారు.

## సీఎం రేసులో రేవంత్ కు పోటీగా మరో ఇద్దరు

బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేసారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి దగ్గరివాళ్ల మాట కూడా వినే పరిస్థితిలో లేరని, ప్రశ్నిస్తే పాలన మీరే చేయండంటూ ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు.ఆయనకి చేతకాకుంటే పదవి నుంచి దిగిపోవాలని ఎద్దేవా చేశారు. ఆయనకు పోటీగా సీఎం రేసులో ఇద్దరు తయారుగా ఉన్నారని అన్నారు.నిన్నటిదాకా భట్టి విక్రమార్క మాత్రమే సీఎం రేసులో ఉండగా, ఇప్పుడు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కూడా పోటీలో ఉన్నారని, వారిలో ఎవరికైనా అధికారం కట్టబెట్టి రాష్ట్ర పాలనను గాడిలో పెట్టాలని కోరారు. రూ.3వేల కోట్లతో ఉస్మానియా, 100 ఎకరాల్లో హైకోర్టు నిర్మాణం, ఆర్టీసీకి రూ.7వేల కోట్ల లాభం తెచ్చినట్లు చెప్పుకున్నారని, 20వేల నోటిఫికేషన్లు ఇచ్చి 60వేల ఉద్యోగాలు ఇచ్చామంటూ అబద్ధాలు చెబుతున్నారని ఫైర్ అయ్యారు.నిరుద్యోగులు జూబ్లీహిల్స్‌లో నామినేషన్ వేసి కాంగ్రెస్‌ను ఓడించాలని తిరుగుతున్నారని అన్నారు. పీజేఆర్‌ను చంపింది కాంగ్రెస్ పార్టీ అని, ఆయన కుటుంబానికి రాజకీయాల్లో స్థానం లేకుండా చేసింది రేవంత్ అంటూ ధ్వజమెత్తారు. సీఎం అనే స్థాయి మర్చిపోయి ఒక సర్పంచ్ మాదిరిగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ గల్లీ గల్లీలో తిరుగుతున్నారని ఎద్దేవా చేసారు.

## ఏపీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

గొల్లపూడి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలుగుదేశం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. ఇవాళ గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, వెంకట వసంత కృష్ణప్రసాద్ సందర్శించారు.పలు అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. గొల్లపూడి మార్కెట్ యార్డులో రైతు కొనుగోలు సేవా కేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. గొల్లపూడి మార్కెట్ యార్డులో రూ.1.50 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. సీఎం చంద్రబాబు గొల్లపూడి యార్డులో వివిధ పనులకు రూ.10 కోట్ల నిధులు మంజూరు చేశారని వెల్లడించారు. మార్కెట్ యార్డుకి శాశ్వత ఆదాయాన్ని తీసుకువచ్చే 90 దుకాణాల నిర్మాణ పనులు 85 శాతం పూర్తి అయ్యాయని ఎంపీ చిన్నివెల్లడించారు.

## వాట్సప్ ఫొటోలతో.. శాంసంగ్ ఫోన్లపై టార్గెట్..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** సైబర్ నేరగాళ్లు శాంసంగ్ ఫోన్లను టార్గెట్ చేస్తున్నారు. గుర్తుతెలియని ఖాతాల నుంచి తమ వాట్సప్‌కు వచ్చే చిత్రాలను తెరిచేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాల్సిందే (వాట్సాప్ ఇమేజ్). వాటిని క్లిక్ చేయగానే చడీచప్పుడు లేకుండా మన ఫోన్‌లోకి మాల్‌వేర్ ప్రవేశిస్తుంది.

## ఈ రేషన్ షాపు ఎవరిదో చెప్పుకోండి

-రేషన్ డీలర్ పేరు లేదు-ఫోన్ నెంబర్-షాపు నెంబర్ లేదు..?

-అధికారులు తనిఖీకి వెళితే ఎవరికి ఫోన్ చేయాలి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ప్రభుత్వం ప్రతి రేషన్ షాపుకు ఒక నెంబర్ ను కేటాయించింది. రేషన్ షాపులపై షాపు నెంబర్ తో పాటు, డీలర్ పేరు, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా రాయించాలని నిబంధన ఉంది. ఆర్మూర్ మండలంలోని గోవింద్ పెట్ లో భీంగల్ వెళ్లే మార్గంలో రోడ్డుపై ఉన్న రేషన్ షాప్ డీలర్ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నాడు. రేషన్ షాప్ పై కనీసం డీలర్ పేరు-ఫోన్ నెంబర్-షాపు నంబర్ రాయించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. రేషన్ షాపుపై డీలర్ పేరు, షాప్ నెంబరు, ఫోన్ నెంబర్ తప్పనిసరి రాయించాలని నిబంధన ఉన్న డీలర్ పట్టించుకోవడంలేదని ఆరోపణలు వస్తున్నాయి. అధికారులు తనిఖీకి వెళితే ఎవరి ఫోన్ నెంబర్ కు కాల్ చేయాలి, రేషన్ షాపులో ఏదైనా సమస్య ఉంటే షాపు నెంబర్ లేకుండా ఎలా ఫిర్యాదు చేస్తారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రేషన్ డీలర్ పై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ముఖ చిత్రాన్ని పచ్చబొట్టు వేయించుకున్న కాంగ్రెస్ వీరాభిమాని లింగోజు కిరణ్ కుమార్..!!






**నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు నియోజకవర్గం చండూర్ మండలం పదో వార్డులో లింగోజు కిరణ్ కుమార్, మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు, ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి ముఖ చిత్రాన్ని కుడి చేతి పై పచ్చబొట్టు వేయించుకున్న వీరాభిమాని. కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మంత్రి కావాలన్నదే మా ఆకాంక్ష. ఆయన చేసే మంచి పనులకు ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడలు నడవాలని దృఢ సంకల్పంతో పదో వార్డుకు ఎనలేని సేవ చేస్తున్నాను అని అన్నారు. కాలనివాసులు మాకు నీటి సమస్య ఉందని కిరణ్ కు చెప్పడంతో వెంటనే స్పందించి పురాతనమైన బోర్లును బాగు చేయించి వాటర్ సమస్యను తీర్చిన,ప్రస్తుత కాలంలో దొంగల బెడద ఎక్కువ ఉన్నందువల్ల కాలనీలో సీసీ కెమెరాలు ఫిట్ చేయించాను. వినాయక చవితికి విగ్రహాలు అన్నదాన కార్యక్రమాలు హోమాలు పూజలు చేయిస్తుంటాను. అదేవిధంగా దేవి నవరాత్రులు వచ్చినప్పుడు గ్రహాలు అన్నదాన కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహిస్తుంటానని చెప్పారు. కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని చండూరు నుంచి శ్రీశైలం వరకు పాదయాత్ర చేయడం జరిగిందని చెప్పుకొచ్చారు. మునుగోడు నియోజకవర్గంలో ఎవరైనా ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాలాడుతున్న చనిపోయిన నా వంతు ఆర్థిక సాయం అందిస్తూ ఉంటానని చెప్పుకొచ్చారు. చండూరు పదో వార్డులో ఎలాంటి సమస్యలున్న దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు...

## వివాహ విందులో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం జనగామకు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త తిమ్మయ్య గారి రజిని-సుభాష్ రెడ్డిల ఏకైక కుమారుడు నిహాంత్-హర్షిత ల వివాహ విందులో ఆదివారం దోమకొండ మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్ పాల్గొన్నారు. బీబీపేట మండలం జనగామలో నిర్వహించిన విందు కార్యక్రమంలో నూతన వధూవరులకు పూలబొకె అందించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సీతారాం మధు, నేతుల సుధాకర్, సీనియర్ జర్నలిస్ట్ పిన్నం రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## నామకరణం శుభకార్యంలో పాల్గొన్న తిరుమల్ గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** దోమకొండ. దోమకొండకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ బండారి శంకర్ రెండో కుమారుడు ప్రేమ్ కుమార్- ఉదయభానుల కుమారుని నామకరణం శుభకార్యంలో ఆదివారం దోమకొండ మాజీ జడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్ పాల్గొన్నారు. చిన్నారున్ని ఆశీర్వదించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు, కేదారి నాగభూషణం, చాప రామచంద్రం, పిన్నెం రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కోసం పని చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నవీన్ యాదవ్ అన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి

- ఎన్ ఎస్ యు ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్





**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ అన్న తో ప్రచారంలో పాల్గొన్న ఎన్ ఎస్ యు ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ ఆదివారం ఎర్రగడ్డ డివిజన్‌లో గల్లి గల్లి గడప గడప ప్రజల్లో జోరుగా ప్రచారం నిర్వహించి ప్రజలతో ఆత్మీయంగా కలుసుకొని నవీన్ యాదవ్ అన్నకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను అందజేస్తూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరిస్తూ.. భవిష్యత్తులో జూబ్లీహిల్స్ నియోజకవర్గం మరింత అందంగా నవీన్ యాదవ్ అన్న తీర్చు దిద్దుతారని ప్రజలకు భరోసా కల్పిస్తూ చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి,నవీన్ యాదవ్ అన్నను గెలిపించి జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడాలని కోరడం జరిగింది.

## స్వర్ణరథారూఢులైన స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు















**శ్రీశైలం నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం,ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని స్వర్ణరథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం స్వర్ణరథంపై కొలువై ఉన్న శ్రీస్వామిఅమ్మవార్లకు పూజాదికాలు జరిపించబడ్డాయి. ఈ పూజాదికాలకు ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణాన్నికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా కార్యక్రమములో పలు కళా బృందాల కోలాటం, తాళం భజన, డోలు వాయిద్యం మొదలైన కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేదపండితులు, పలువురు శాఖాధిపతులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పెరుగుతున్న చలి, పడిపోతున్న ఉష్ణోగ్రతలు- బీ అలర్ట్ ..ఈ జిల్లాల్లో ఇక గజగజ..!!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** తెలుగు రాష్ట్రాలపై చలి పంజా విసురుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గురువారం రాత్రి నుంచే రాష్ట్రవ్యాప్తంగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతుండ గా, ప్రస్తుతం మరింతగా పడిపోయాయి. ఇకపై టెంపరేచర్ మరింత తగ్గే అవకాశాలున్నాయని వాతావరణ విభాగం హెచ్చరిస్తోంది. ఇదే సమయంలో ద్రోణి కారణంగా పలు ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉందనే హెచ్చరికలు జారీ అవుతున్నాయి. దీంతో.. ప్రస్తుత సీజన్ లో ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో రాత్రిపూట చలిగాలుల తీవ్రత ఎక్కువైంది. చాలాచోట్ల కని ష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వర్షాలు దాదాపుగా తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో రాత్రి వేళల్లో చలి పెరుగుతుందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. రాబోయే వారం రోజుల్లో వాయవ్య, సెంట్రల్ ఇండియాలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-5 డిగ్రీల సెల్సియస్ తక్కువగా ఉండే అవకాశం ఉంది. సెంట్రల్, వెస్ట్ ఇండియాలో వచ్చే 48 గంటల్లో 2-3 డిగ్రీలు, ఈస్ట్ ఇండియాలో వచ్చే 3 రోజుల్లో 3-4 డిగ్రీలు ఉష్ణోగ్రతలు తగ్గుతాయని అంచనా వేసింది. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. తెలంగాణలో ఆదిలాబాద్ జిల్లా బేలలో శుక్రవారం అతి తక్కువగా 14.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో చలి ఎక్కువగా వణికిస్తున్నది. రాత్రిపూట ప్రజలు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు.జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 20 నుంచి 25 డిగ్రీల సెల్సి యస్, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 29 నుంచి 35 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యాయి. ఈ నెల 9న మరింత తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. వాతావరణ శాఖ ప్రజలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గుండె మరియు శ్వాస సంబంధ సమస్యలతో బాధపడేవారు రాత్రివేళల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని తెలిపింది. రాబోయే రోజుల్లో పలు ప్రాంతాల్లో తక్కువ ఉష్ణోగ్రతలు, పొగమంచు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున, ప్రయాణాలలో అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

## రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న లక్కబత్తిని రవికుమార్..!

40 వ సారి రక్తదానం..

అత్యవసర పరిస్థితుల్లో ఉన్న యువకునికి సకాలంలో ప్లేట్ లెట్స్ అందజేత..

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిజి హెచ్ వైద్యశాలలో అత్యవసరంగా లింగంపేట్ చెందిన శ్రావణ్ (20) కు ఏ పాజిటివ్ తెల్ల రక్తకణాలు అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో దోమకొండ మండల కేంద్రానికి చెందిన లక్క బత్తిని రవికుమార్ వెంటనే స్పందించి కేబీఎస్ రక్తనిధి కేంద్రంలో ప్లేట్ లెట్స్ ను అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ దోమకొండ మండల కేంద్రానికి చెందిన లక్కబత్తిని రవికుమార్ నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయమైన వ్యక్తి అని కోట్ల రూపాయల డబ్బులు ఉన్న ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడానికి ముందుకు రాని నేటి తరుణంలో తోటి వారి ప్రాణాలను కాపాడాలని ఉద్దేశంతో సంవత్సరంలో నాలుగు సార్లు ఎర్ర రక్త కణాలను మూడుసార్లు తెల్ల రక్త కణాలను అందజేస్తూ సేవ చేయడానికి డబ్బు అవసరం లేదని మంచి మనసు ఉంటే చాలు అనే సందేశాన్ని ఇస్తూ నేటి సమాజానికి ఆదర్శంగా నిలవడం జరిగిందని అన్నారు. గతంలో ఎన్నో సందర్భాల్లో దూర ప్రాంతాలకు వెళ్లి కూడా సకాలంలో గర్భిణీ స్త్రీల కోసం,వివిధ ఆపరేషన్ల నిమిత్తమై, డెంగ్యూ వ్యాధి బాధితులకు సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలిచిన రవికుమార్ కు అభినందనలు తెలియజేశారు వీరిని స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి యువత ముందుకు రావాలని అన్నారు.

## ఆర్మూర్ లో ఘాటెక్కిన గంజాయి



-యతెచ్చాగా గంజాయి విక్రయాలు

-మారుమూల ప్రాంతాల్లోనూ లభిస్తున్న సరుకు

-నిత్యమత్తులో తూగుతున్న యువత

-ఏం చేస్తున్నారో తెలియని స్థితిలో అఘాయిత్యాలు, హత్యలు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, చీకటి పడగానే యువత ఓ చోటుకు చేరుతున్నారు. గంజాయిని గుప్పు గుప్పు మనీ పిలుస్తూ మత్తులో తూలిపోతున్నారు. గంజాయి మహారాష్ట్ర, ఒరిస్సా, కర్ణాటక నుండి జిల్లాకు సరఫరా అవుతుంది. వచ్చిన సరుకును చిన్న చిన్న ప్యాకెట్లు చేసి గుట్టుచప్పుడు కాకుండా పట్టణాలకు, పల్లెలకు సరఫరా చేస్తున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని బడా బాబుల అండదండలతో కొందరు గంజాయి అమ్మకాలు సాగిస్తున్నట్లు సమాచారం. ఎక్కడ పడితే అక్కడ గంజాయి దొరుకుతుండడంతో యువత, విద్యార్థులు మత్తుకు అలవాటు పడుతున్నట్లు తెలుస్తోంది.

### మత్తులో నేరాలకు పాల్పడుతూ

గంజాయి కి అలవాటు పడినవారు రోజు సాయంత్రం కాగానే సరుకు గురించి ఆరా తీస్తున్నారు. వాట్సాప్ గ్రూపుల సమాచారం ఆధారంగా గంజాయి దొరికి రహస్య ప్రాంతానికి వెళ్లి మత్తులో మునిగిపోతున్నారు. గంజాయి విక్రతలు రోజుకో ప్రాంతాన్ని మారుస్తున్నారు. యువత మత్తులో అఘాయిత్యాలకు పాల్పడుతుంతుంటే, మరికొందరు హత్యలకు వెనుకాడడం లేదు. ఇన్నాళ్లు పట్టణానికే పరిమితమైన గంజాయి ఇప్పుడు పల్లెలకు పాకింది. దీంతో గంజాయి విక్రయిస్తున్న, వినియోగిస్తున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. గుడి, బడి తేడా లేకుండా అన్నిచోట్ల గంజాయి విక్రయాలు యతెచ్చాగా సాగుతున్నాయి. అరికట్టాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. మచ్చుకు ఒకటి గతంలో ఆర్మూర్ పిప్రి రోడ్డు లోని ప్రభుత్వ గురుకుల పాఠశాల విద్యార్థి కాంపౌండ్ వాల్ దూకి గంజాయి సేవించినట్లు విచారణలో వెల్లడైంది.

### ఆర్మూర్ పట్టణంతో పాటు మండలంలో జోరు

పవిత్రమైన నవనాథ సిద్దుల గుట్ట పైన. గోల్ బంగ్లా నుండి మెట్ల మార్గంలో సిద్దుల గుట్టకు వెళ్లే దారి గుండంపైన, ధోబి ఘాట్ చౌరస్తా, జిరాయత్ నగర్ యానం గుట్ట, కుక్కల గుట్ట, వెంచర్లలో, ఆలూరు మండల కేంద్రంలో యువకులు, విద్యార్థులు ఎక్కువగా గంజాయి సేవిస్తున్నారు.

### ఎక్సైజ్ సీఐ పట్టించుకోరు

కొత్తగా వచ్చిన ఎక్సైజ్ సీఐ వచ్చినప్పటినుండి గంజాయి రవాణాపై ఇంతవరకు ఒక్కసారైనా తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. ఆఫీసుకు వెళితే ఉండరు, ఏదైనా సమాచారం ఇవ్వాలని ఫోన్ చేస్తే రెస్పాన్స్ అవ్వరు. కనీసం కాల్ బ్యాక్ చేయరు. ఇలాంటి అధికారికి ప్రభుత్వం సిమ్ కార్డు అవసరమా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విచ్చలవిడిగా గొలుసు దుకాణాలు నడుస్తున్న తనకు తెలవనట్టు, చూసి చూడనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఎక్సైజ్ సీఐపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి టిఆర్ఎస్.బిజెపి రైతులకు చేసిందేమీ లేదు

హిందూ. ముస్లింల మధ్య గొడవ మాత్రమే...

జూబ్లీహిల్స్ ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెబుతారు...



**రంగారెడ్డి నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** గత 30 సంవత్సరాల నుండి బిజెపి ప్రభుత్వం ప్రజలకు. రైతులకు ఎలాంటి సాయం చేయలేదని. దీనికి తోడుగా టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల భూములను సెటిల్మెంట్ ల కొనుగోలుకు దారి తీసిందని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. కేంద్ర మంత్రిగా 1997 నుండి బిజెపి పార్టీ నుండి కిషన్ రెడ్డి గెలిచి తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదని ఆయనకు ఆరోపణలు విమర్శలు రెండే గుర్తుకు వస్తాయని స్పష్టంగా చెప్పవచ్చు అన్నారు, కేంద్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నదాతలు ఆందోళన చెందిన కిషన్ రెడ్డి మాటలు ప్రజలు విన్నారని స్పష్టంగా తెలిసిపోయిందన్నారు. అన్నదాతలకు కావలసింది కేవలం యూరియా పర్టిలైజర్ సరఫరా చేయడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని రైతులు వ్యాఖ్యానించారు. దీనికి తోడుగా టిఆర్ఎస్ మధ్యంతరంగా వచ్చి అడ్డగోలు పథకాలు ఏర్పాటు చేసి రైతులకు ఆశ ఎర్రచూపి సోమరిపోతులను తయారు చేసిందన్నారు. రైతులకు రైతుబంధు అనే పేరిట అనేక మోసాలకు గురి చేసి వందల ఎకరాలకు మంత్రులు ఎమ్మెల్యేల భూములకే ఎక్కువ ధనాన్ని వృధా చేశారని అన్నదాతలు ఆరోపించారు, నిరుపేదలకు రెండు మూడు ఎకరాలు తప్ప ఒరిగిందేమీ లేదన్నారు, గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ శాతం దళితులు ఉన్న వారికి సంబంధించిన కార్పొరేషన్ల ద్వారా పథకాలు అందజేయడంలో 10 సంవత్సరాలు ఊకదంపుడు ఉపన్యాసాలతో కెసిఆర్ మోసము చేశాడని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి ఏదైనా కొత్త ప్రభుత్వం వస్తే ఎలా పరిపాలిస్తుందని నవ్వులాటలకు దింపినాడని ఆరోపించారు, ఆకలితో బువ్వ లేక అలమటించిన కేసీఆర్ కుటుంబం ప్రస్తుతం ఉద్యమకారుల ఆత్మ బలిదానాలతో వచ్చిన తెలంగాణను అడ్డుపెట్టుకొని వరి బువ్వ తింటున్నాడని ఆరోపించారు. సగం జొన్న రొట్టె కోసం పాకులాడిన కేసీఆర్ కుటుంబం ఈనాడు పూరీలు తింటున్న సంగతి ప్రజలకు తెలిసిందేనని స్పష్టం చేశారు. ప్రజలందరికీ న్యాయం చేస్తానని మరోవైపు కేసీఆర్ కూతురు ఉల్లాసంగా తిరుగుతుంటే ప్రజలు పక్కుమని నవ్వుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. సమస్యల బడిలో తల్లాడిల్లుతున్న ప్రజలను ఆదుకోవడానికి నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చేయూత ఇయ్యవలసిన రెండు పార్టీలు ఆరోపణలతో కాలం గడుపుతుందన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలే వీళ్ళ గెలుపుకు తగిన సమాధానం ఓటర్లు చెప్తారని అందుకేవేచి చూస్తున్నారని దుయ్యబట్టారు

# భారత విప్లవ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయలను కొనసాగిద్దాం




**దమ్మపేట నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** సిపిఎంఎల్ మాస్ లైన్ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో గురవాయిగూడెం, జమేదార్ బంజర్,గండుగలపల్లి,చిల్లగుంపు, గొర్రెగుట్ట,గ్రామల లో భారత విప్లవద్యమంలో అమరులైన అమరవీరుల సంస్మరణసభలు నిర్వహించడం జరిగింది.పార్టీ పతాకాన్ని మండల,గ్రామాల నాయకులు తాటి సత్యం, తామా రాముడు, కుంజా కాంతారావు, కేసరి వేంకటేష్,బైటి పాపారావు లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా జరిగిన సభలకు మండల కార్యదర్శి కుర్సం ముత్యాలరావు అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ... భారతదేశంలో అసమానతలు,దోపిడి, పీడన లేని రాజ్యం కోసం అనేకమంది విప్లవకారులు వారి ప్రాణాలను తృణప్రాయం అర్పించారని వారున్నారు దేశంలో అణగారిన పేదలను సమీకరించి భూమికోసం,బుక్తికోసం,ఈ దేశ విముక్తి కోసం,దున్నేవానికి భూమి కావాలని సమీకరించి ప్రజా ఉద్యమాల ద్వారా భూమిపంచిన చరిత్ర భారతవిప్లవ కమ్యూనిస్టు పార్టీకి ఉందని వారు అన్నారు. ఈ మహా ఉద్యమ పోరాటంలో 1969 నుండి నాటి వరకు చారు మజుందార్,దేవరపల్లి వెంకటేశ్వరరావు,తరిమెళ్ళ నాగిరెడ్డి,చంద్ర పుల్లారెడ్డి, రాయల సుభాష్ చంద్రబోస్. ధర్మన్న,పూనెం లింగన్న,రాయల చంద్రశేఖర్,ఏనుగు అప్పయ్య, బత్తుల వెంకటేశ్వరరావు డివి కృష్ణ,కాచనపల్లి అమరవీరులు చంద్ర కృష్ణమూర్తి, పగడాల వెంకన్న అనేకమంది విప్లవ వీరులు సమాజ మార్పు కోసం సమ సమాజం రావాలని భారత దేశంలో సోషలిస్టు వ్యవస్థ రావాలని జరిగిన పోరాటాలలో పోలీసు దొంగెదురు కాల్పుల్లో, అనారోగ్యాలతో మరణించారని అన్నారు. వారు ఎన్నో ఉన్నతమైన విద్య అభ్యసించి కుటుంబాలను వదిలేసుకొని వారి అమూల్యమైన జీవితాన్ని ఈ వ్యవస్థ మార్పు కోసం పనిచేసిన వీర యోధులని వారి ఆశ సాధనలో మన మనమందరం వారి ఆశయాలు కనుగుణంగా పనిచేయటమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తామ రాముడు, కొంజ పాపారావు, కేసరి చిన్న వెంకటేశ్వరావు,తాటి రాఘవమ్మ, కుంజ కాంతారావు, సున్నం జగన్, ఓకే మహేష్, సున్నం శివ కేసరి వెంకటేష్ బండి ఆదినారాయణ, పద్ధం లక్ష్మయ్య, పదం ఎర్రయ్య బొగ్గం రాము, బయటి పాపారావు,ఏదిరాజు వరలక్ష్మి, సోయం లక్ష్మయ్య, సోయం నాగేష్,బొగ్గం మల్లికార్జున్ కుంజ లక్ష్ముడు తదితరులు పాల్గొన్నారు.

## యానం రైస్ మిల్ కార్మికులు జనరల్ బాడీ సమావేశం.



**యానాం నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** యానం రైస్ మిల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం యానం సంతమార్కెట్ లో వాసంశెట్టి అర్జున్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు జి. దుర్గాప్రసాద్ ప్రతినిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రైస్ మిల్ కార్మికుల నూతన వేతన ఒప్పందంపై చర్చించడం జరిగిందని గత 2 సంవత్సరాల క్రితం నూతనవేతన ఒప్పందం గడువు నవంబరు 30 తో పూర్తి కావడంతో నూతన వేతన ఒప్పందం చాప్టర్ ఆఫ్ డిమాండ్స్ జనరల్ బాడీ సమావేశంలో చర్చించి చాప్టర్ ఆఫ్ డిమాండ్స్ తయారు చేయడం జరిగిందని నాలుగు రోజుల్లో రైస్ మిల్ యాజమాన్యం వారికి డిమాండ్ నోట్స్ ఇవ్వాలని తీర్మానించడం జరిగిందని,సి.ఐ.టి యు అఖిలభారత మహాసభలు విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరుగుతున్నాయని మహాసభలు జయప్రదం చేయాలని దేశంలో- రాష్ట్రంలో పాలకుల విధానాలవల్ల కార్మిక వర్గంపై పడుతున్న ప్రభావాన్ని దుర్గాప్రసాద్ వివరించారు. కార్మికులు సంఘటతంగా పోరాడితే విజయం కార్మికులదేనని సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు అఖిల భారత మహాసభ కరపత్రం ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమంలో తిరికోటి శ్రీనివాసరావు,గుత్తాల బాలరాజు,బొంతు హరికృష్ణ ,సలాది నాగబాబు,మచ్చేటి శ్రీనివాసరావు,కొప్పిశెట్టి నాగేశ్వరరావు,వాకపల్లి వెంకటేశ్వరరావు, నూకరాజు,అప్పారావు పాల్గొన్నారు.

## ముద్రగడను కలిసిన దళిత గిరిజన బీసీ ముస్లిం క్రైస్తవ ఐక్యవేదిక నాయకులు





**ప్రత్తిపాడు నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి లో మాజీ మంత్రి వైసీపీ పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ లిముద్రగడ గిరిబాబు ను కాకినాడ కు చెందిన దళిత, గిరిజన, బిసి, ముస్లిం, క్రైస్తవ ఐక్య వేదిక నాయకులు కలిశారు. ముద్రగడ పద్మనాభం ను కలిసిన అనంతరం దళిత గిరిజన బీసీ ముస్లిం ఐక్యవేదిక నాయకులు ముద్రగడ పద్మనాభంతో ఉన్న అనుబంధం మరవలేనిదన్నారు. రాజకీయాల్లో నేటికీ నీతి నిజాయితీ గల నాయకుడిగా, బలహీన వర్గాలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటూ ఉన్న నాయకుడు ముద్రగడ పద్మనాభం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దోకు బుర్ర భద్రం, వ రిపల్లి శివాజీ, గణేషన్, ఆవుపాటి ఉమాశంకర్, సాపే సుధాకర్, కొండేపూడి రవికుమార్, మాచిగిరి రాంబాబు, నందిక వీరబాబు, సిద్ధాంతపు రాజు, అమలదాసు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో మురళిరాజు పర్యటన





**ప్రత్తిపాడు నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రివర్యులు కొట్టు సత్యనారాయణ అధ్యక్షతన జరుగుచున్న మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మురళీరాజు తాడేపల్లిగూడెం నియోజకవర్గం వైస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రివర్యులు కొట్టు సత్యనారాయణ అధ్యక్షతన జరుగుచున్న సమావేశాల్లో ఈ నెల 12వ తారీఖున జరగబోయే మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొని నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీరాజు మాట్లాడుతూ 12వ తారీఖున జరగబోయే మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ ప్రజా ఉద్యమం ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు ను పిలుపునిచ్చారు తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ మంత్రివర్యులు కొట్టు సత్యనారాయణ నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు,స్టేట్,జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు,ఎంపీపీలు,ఎంపీటీసీలు,సర్పంచులు వివిధ హెూదాల్లో ఉన్న ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బందులకు గురి చేసేందుకే కేంద్ర ప్రభుత్వం నూతన షరతులు....

సిపిఎం ఆరోపణ....



**బూర్గంపాడు నవంబర్ 9. (అఖండభూమి న్యూస్):** రైతులను అన్ని విధాల ఇబ్బందులకు గురి చేసేందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనేక నూతన షరతులు విధిస్తుందని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తెల్ల బంగారం రంగు మారిన విషయం తెలిసిందేనని చెప్పారు. విపత్కర సమయంలో రైతులకు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ, అనేక ఆంక్షలు విధిస్తుందని ఆరోపించారు. వర్షాలతో పత్తి పంటకు నష్టం కలిగిందని తెలిసిన విదేశీ దిగుమతులపై సుంకాలను ఎత్తివేసి, స్వదేశీ తెల్ల బంగారం, వరి ధాన్యానికి కనీస మద్దతు ధర లేకుండా రైతులను ఇబ్బందులకు గురి చేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేయడం తగదని అన్నారు. పత్తి కొనుగోలు నుండి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ని తప్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అనుమానం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యల వలన పత్తి పండించే రైతులు తీవ్ర ఇబ్బందులకు గురై, ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపీలు ఈ విషయమై మాట్లాడేందుకు ఇష్టపడకపోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రజల ఓట్లతో గెలుపొందిన కేంద్ర మంత్రి కేంద్ర ప్రభుత్వం విధించిన నిబంధనలను సమర్థిస్తూ ప్రకటన చేయడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఏడు క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తామని నిబంధన తీసుకొచ్చి, మిగతా పత్తిని రైతులు ఎక్కడ అమ్ముకోవాలో స్పష్టమైన సమాధానం చెప్పలేని దుస్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రైతుల పక్షాన లేదని, కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన విదేశీ పత్తిని స్వదేశంలోకి తీసుకొచ్చి దేశంలోని పత్తి, వరి ధాన్యాన్ని పండించే రైతులకు ఉరి బిగిస్తుందని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా రైతులకు సంబంధించిన ముందుకు వచ్చి, ఉద్యమించాలని పిలుపునిచ్చారు.....

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న క్యామ....





**రంగారెడ్డి నవంబర్ 9. (అఖండభూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని దండుమైలారంగ్రామానికి చెందిన పొన్నాల అరుణ కృష్ణ ముదిరాజ్ ల కుమార్తె మాధురి వివాహం ప్రవీణ్ రెడ్డితో ఆదివారం నాడు జరిగింది. వివాహ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జి, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మహేశ్వరం నియోజకవర్గం నియోజకవర్గంలోని కందుకూరు మండలం ఆకుల మైలారం గ్రామానికి చెందిన గొరిగే దేవయ్య నూతన గృహ ప్రవేశ, సత్యనారాయణ స్వామి వ్రతంలోపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, దేవయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## నేడే మహా ప్రదర్శన....



**ఆలేరు నవంబర్ 9. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని అతి ప్రాచీన ఆలయం అయిన శ్రీశ్రీశ్రీ చండికాంబ సమేత సోమేశ్వర స్వామి ఆలయం (కోటిలింగాలు) స్వయంభు సోమేశ్వర ఆలయంలో సోమవారం నాడు ఉదయం 5 గంటల నుండి మహా ప్రదక్షణ నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. శక్తి పీఠాలలో ప్రథమ స్థానంలో ఉండే కొలనుపాక ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి, స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు....

## లక్షల ఓట్ల మెజారిటీ ఉన్న భట్టు రాజుల సమస్యలను గుర్తించరా...?

ప్రభుత్వాలు ఏ కులస్తుల వైపు చూస్తున్నాయి...?

బట్టు రాజులను గుర్తించని ప్రభుత్వాలు ఎందుకు...?




**రంగారెడ్డి నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ.ఆంధ్ర రాష్ట్రాలలో ఇతర కులా సంఘాల కంటే అధికంగా ఉన్నది ప్రభుత్వాలు గుర్తించలేక మిన్న కుండిపోవడంతో బట్టు రాజుల పరిస్థితి నేటికీ అన్నగారి పోతున్న ఎందుకు పట్టించుకోవడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒక్కొక్క నియోజకవర్గంలో వేలాది ఓట్లు ఉన్న వాళ్లేందుకులే ఇతర కుల సంఘాలు లేవా అన్న సామెతతో పెడచెవిన పెడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా మూడు కులాలనే ముందుకు తీసుకువస్తున్నారు తప్ప బట్టు రాజుల కులాలను ఎందుకు ప్రోత్సహించడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఏది ఏమైనాప్పటికీ ఎన్ని కులాలను పైకి లేపిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడికే వస్తుంది తప్ప ముందుకు సాగదని భట్రాజుల వాక్కు. అదే సత్యం అవుతుంది. కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించగా గుడ్డి నిఘాతో పరిపాలన చేయడం సమంజసం కాదన్నారు.

## రైతాంగానికి బ్రిడ్జి సౌకర్యం కల్పించాలి.

తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి



**సూర్యాపేట, నవంబర్ 09(అఖండ బూమి న్యూస్):** జాతీయ రహదారి65 డిడి రాయినిగూడెం కేతినేని చెరువు అలుగు వల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే జాతీయ రహదారి నిర్మాణ కాంట్రాక్ట్ గ్రూప్ అయిన ఆదాని యాజమాన్యం వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కేతినేని చెరువు అలుగు ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అకాల వర్షాలు వచ్చిన సందర్భంగా కేతినేని చెరువు అలుగు ఉప్పొంగి రాయినిగూడెంలోని అనేక వరి పంట తీవ్రంగా దెబ్బతిన్నది అన్నారు. ఈ విషయం గురించి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు ఉద్యమాలు చేయడం మూలంగా అప్పటి జిఎంఆర్ సంస్థ అలుగు నిర్మాణంతో పాటు అడుగుపై బ్రిడ్జి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. బ్రిడ్జి నిర్మాణం చేయకుండా అప్పటి జిఎంఆర్ సంస్థ కేవలం కాలువ మాత్రమే నిర్మాణం చేసిందన్నారు. బ్రిడ్జి నిర్మాణం చేయకపోవడంతో చుట్టూ ఉన్న 300 ఎకరాలకు సంబంధించిన రైతాంగం వరి పంట ప్రతి రెండు కార్లకు కోసుకోవాలంటే ఇబ్బంది జరుగుతుందన్నారు. ఆదాని గ్రూప్స్ కు చెందిన కాంట్రాక్టర్లు వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు గట్టుపల్లి సత్తిరెడ్డి, తంగెళ్ల శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ తెలుగు పుస్తకాలతో కంప్యూటర్ సి ఆర్ ఫౌండేషన్. మనసు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లల లైబ్రరీకి విరాళం










**రంగారెడ్డి నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** మనసు ఫౌండేషన్ కు చెందిన మన్నం వెంకట రాయుడు ఆదివారం కొండాపూర్ లోని సిఆర్ ఫౌండేషన్ లోని ఎన్ఆర్ఆర్ పరిశోధన కేంద్రంలోని పిల్లల లైబ్రరీ సురవరం సుధాకర్ రెడ్డి లైబ్రరీని సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా, పిల్లల 4,500 తెలుగు డిజిటల్ పుస్తకాలతో ప్రీలోడ్ చేయబడిన కంప్యూటర్ ను పిల్లల లైబ్రరీకి విరాళంగా ఇచ్చారు.ఈ విరాళం వల్ల పిల్లలకు డిజిటల్ పుస్తకాలు అందుబాటులోకి వచ్చాయి.ఈ విరాళం ఎన్ఆర్ఆర్ పరిశోధన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ టి. సురేష్ బాబు కమిటీ సభ్యులు డాక్టర్ బి.వి. విజయ లక్ష్మి, శ్రీమతి జ్యోత్స్న, ఎన్. కొండయ్య, కె. అజయ్ కుమార్. ఎం. చంద్రమౌళి, మనసు ఫౌండేషన్ కు చెందిన దాము బాలాజీ సమక్షంలో జరిగిందన్నారు,మనసు ఫౌండేషన్ తెలుగు పుస్తకాలను డిజిటలైజ్ చేయడానికి కృషి చేస్తోందన్నారు, లైబ్రరీలో మిగిలిన తెలుగు పుస్తకాలను డిజిటలైజ్ చేయడానికి ముందుకొచ్చింది.తెలుగు సాహిత్యాన్ని ప్రోత్సహించడం రక్షించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.ఈ విరాళానికి ఎన్ ఆర్ ఆర్ పరిశోధన కేంద్రం తెలిపారు. విద్య. అక్షరాస్యతను ప్రోత్సహించడంలో ఎన్ ఆర్ ఆర్ పరిశోధన కేంద్రం ముందుంటుందని తెలిపారు

## సైనిక సంక్షేమ జిల్లా అధికారి రవీందర్ కు సన్మానం

-సహస్రార్జున ఆత్మీయ మిత్రమండలి సభ్యులు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్09 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్,ప్రాంతీయ సైనిక సంక్షేమ జిల్లా అధికారిగా ఇటీవల నియామకమైన దొండి రవీందర్ ను సహస్రార్జున ఆత్మీయ మిత్రమండలి సభ్యులు శాలువా, మెమెంటో తో ఘనంగా సన్మానం చేశారు. ఆర్మూర్ లోని పెర్కిట్ లో గల గుజరాతి నివేదన్ అతిథి గృహంలో ఆదివారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా మిత్రమండలి సభ్యులు ఖాందేశ్ శ్రీనివాస్, గుజరాతి నివేదన్, డీజే దయానంద్, జెస్సు ఆనంద్ మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణానికి చెందిన తమ కులస్థుడైన రవీందర్ జిల్లా స్థాయి అధికారిగా నియామకం కావడం పట్ల అభినందనలు తెలిపారు. రవీందర్ ఉద్యోగంలో చేరి అంచలంచలుగా ఎదిగి జిల్లా స్థాయిలో ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారిగా బాధ్యతలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజులలో రవీందర్ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. క్షత్రియ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉద్యోగాలు సాధించి పేరు ప్రఖ్యాతులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు సాత్ పుతే శ్రీనివాస్, షికారి రాజు, బొచ్కర్ వేణు, సంతని విజయ్, హజారి ఆనంద్ పాల్గొన్నారు.

## చొప్పెల్ల శివాలయం వద్ద భారీ అన్నసమారాధన.



**ఆలమూరు, నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో వేంచేసియున్న శ్రీ పార్వతీ మల్లేశ్వర స్వామివారి దేవాలయంలో కార్తీకమాస(వన) అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉసిరి చెట్టు ఆరాధనతో ప్రారంభమై అనంతరం జరిగిన అన్న సమారాధనలో సుమారు పదివేల మంది వరకు చొప్పెల్ల గ్రామస్థులతో పాటు వివిధ గ్రామాల నుంచి హాజరయ్యారు.12 సంవత్సరాల నుంచి శివాలయం వద్ద కార్తీక మాసంలో స్వామి వారి జన్మ నక్షత్రం ఆరుద్ర నక్షత్రం రోజున ఈ అన్న సమారాధన ఘనంగా జరుగుతుందని ఆలయ అర్చకులు ఎలమంచిలి పళ్ళం రాజు(రాజశేఖర్),బుచ్చిరాజు సోదరులు తెలియజేశారు.విందు భోజనాన్ని మించేలా విస్తరి నిండేలా ఐటమ్స్ ఏర్పాటు చేశారు.అన్నవరం సత్యనారాయణ స్వామి ప్రసాదం, బిరియాని, కంద బచ్చలి, మిల్ మేకర్ శనగపప్పు కర్రీ, సాంబారు, అప్పడాలు,చిక్కనైన పెరుగు స్పాన్సర్ల(దాతలు)సహకారంతో, భక్తులు ఇచ్చిన విరాళాలతో ఎంతో ఘనంగా అన్న సమారాధన జరగడం చాలా సంతోషకరంగా ఉందని అన్నప్రసాదాన్ని స్వీకరించిన పలువురు భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు, శివాలయం ఆలయ అర్చకులను, ఆలయ కమిటీ వారిని పలువురు అభినందించారు.

## ఎన్ డి ఆర్ ఆధ్వర్యంలో పుల్లారెడ్డి వర్ధంతి....



**ఆలేరు నవంబర్ 9.(అఖండభూమి న్యూస్):** భూమికోసం, భుక్తి కోసం, దేశ విముక్తి కోసం పోరాడిన చంద్ర పుల్లారెడ్డి దేశ ప్రజల విముక్తి కోసం ప్రతిఘటన పోరాటమే మార్గం అని నమ్మి ఆచరణలో అనేకమందికి ఆదర్శప్రాయంగా నిలిచారని పిఓడబ్ల్యు రాష్ట్ర కన్వీనర్ పంగ వరలక్ష్మి అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ ఎన్డిఆర్ కార్యాలయంలో చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు జన్నె మల్లేష్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఆమె మాట్లాడుతూ రివిజనిజం, నయా రివిజనిజం విధానాలను ఓడించి, 14 రాష్ట్రాలలో పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. నిరంతరం ప్రజా విముక్తి పోరాటాలను నడిపిస్తూ, ఎందరికో ఆదర్శంగా నిలిచిన ఆయన మన నుండి దూరమై 41 సంవత్సరాలు గడిచిన ఆయన మనకు అందించిన సమసమాజా నిర్మాణం నిరంతరం మన వెన్నంటి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు అంజయ్య, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు రవి, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కోలా అనిత, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కే రాజయ్య, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు నాగరాజు, పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు టి శ్రావణ్, నాయకులు పి సునీల్, నాయకులు జానీ మియా, బి వెంకటేష్, పి సాయిలు, టి ప్రవీణ్, ఏ రాములు, కే చంద్రయ్య, విజయ, తదితరులు పాల్గొన్నారు....

## సుధా బ్యాంక్ ఎన్నికలు ఏకగ్రీవం



**సూర్యాపేట, నవంబర్ 09,(అఖండ బూమి న్యూస్):** సుదాబ్యాంక్ నూతన కమిటీ నీ సూర్యాపేట హెడ్ ఆఫీస్ భవనం లో నిర్వహించిన సుధా కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలకవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల అధికారి మురళీ రమణ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ గత పది రోజులుగా కొనసాగి ప్రశాంతంగా ముగిసింది. బ్యాంక్ చైర్మన్ గా మీలా మహదేవ్ ,వైస్ చైర్మన్ గా కక్కిరేణి చంద్ర శేఖర్ ,ఎన్నికైనారు. గత పాలకవర్గంలో ఉన్న డైరెక్టర్లు కక్కిరేణి చంద్రశేఖర్, డాక్టర్ మీలాసందీప్. అడ్వకేట్ ఏపూరి శ్రవణ్ కుమార్, బాణావత్ సుజాత, తిరిగి ఎన్నిక కాగా ,కొత్తగా అప్పం శ్రీనివాస్ , డాక్టర్ మిన్నా విజయలక్ష్మి, పటేల్ నరసింహారెడ్డి,తోట శ్యాంప్రసాద్ ,అనంతుల శారద, ఎన్నికయ్యారు. ఎన్నికైన పాలకవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. గత ఏడుసార్లుగా పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సహకార బ్యాంకుల చరిత్రలో ఒక రికార్డుగా ఎన్నికల అధికారి చెప్పుకొచ్చారు. బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ బ్యాంకు యొక్క పనితీరు బ్యాంకు అందిస్తున్న ఉత్తమ సేవల ఫలితంగా సుధాబ్యాంక్ పట్లవాటాదారులలోను ఖాతాదారులలోనూ అచంచలమైన విశ్వాసం ఉందని, ఈ ఎన్నిక ద్వారా తేటతెల్లమైనట్లు పేర్కొన్నారు. వాటాదారులందరూ ఈ ఎన్నికల ద్వారా మాపై ఉంచిన విశ్వాసాన్ని మరిన్ని మెరుగైన ఫలితాలతో నిరూపించుకుంటామని పెద్దిరెడ్డి గణేష్ తెలిపారు.

## నవీన్ యాదవ్ చేతి గుర్తుకు ఓటేద్దాం..

అభివృద్ధికి పట్టం కడుదాం ...

ప్రజలను కోరిన ప్రభుత్వ విప్ బీర్ల....







**ఆలేరు నవంబర్ 9. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వానికి ఆశీర్వచనం అందజేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రజలను కోరారు. ప్రచారంలోని చివరి ర్యాలీలోభాగంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇతర ఎమ్మెల్యే లు, నేతలతో కలిసి జూబ్లీహిల్స్ లోని రహమత్ నగర్ తో పాటు పలు డివిజన్స్ లో భారీ ర్యాలీలో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ప్రజల సేవకు అంకితమైన బీసీ బిడ్డ నవీన్ యాదవ్ ను అసెంబ్లీకి పంపించాలని ప్రజలను కోరారు, నవీన్ యాదవ్ గెలుపుతోనే జూబ్లీహిల్స్ లో అభివృద్ధి సాధిద్దామని అన్నారు.....

## పల్లె దవఖానాలలో వైద్యులు సమయానుకూలంగా పనిచేయాలి

డివైఎఫ్ఐ డిమాండ్...




**భువనగిరి నవంబర్ 9. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పల్లెల్లో వైద్యం అందించాలనే ప్రధాన ఉద్దేశంతో గ్రామాలలో ఏర్పాటుచేసిన పల్లె దవాఖానాలలో వైద్యులు సమయానికి రాకపోవడం, వచ్చిన సమయం కాకుండానే వెళ్లిపోవడం వలన గ్రామాలలోని ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దయ్యాల మల్లేష్ అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన డివైఎఫ్ఐ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పల్లె ప్రజలకు మెరుగైన వైద్యం కోసం ఏర్పాటు చేసిన వైద్యశాలలో కనీసం వైద్య అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. మరుముల గ్రామాలకు కూడా వైద్యం అందిన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల సహాయ కార్యదర్శి పల్లెర్ల వినోద్, గడ్డం కనకరాజు, తదితరులు పాల్గొన్నారు....

## గేదెలను ఢీకొన్న ఆర్టీసీ బస్సు....



**మోటకొండూర్ నవంబర్ 9. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామం నుండి వెళ్లే తొర్రూర్, రాయగిరి ప్రధాన రహదారిపై తొర్రూరు డిపోకు చెందిన టీఎస్ 26 జెడ్ 0030 నెంబర్ గల ఆర్టీసీ బస్సు గేదెలను డీ కొట్టింది. ఈ ఘటనలో ఒక గేదెకు బస్సు బలంగా ఢీకొట్టడంతో ఆగేదే చావు బ్రతుకుల మధ్య నడిరోడ్డు మీద కొట్టుమిట్టాడు మరణించింది. పాడి గేదే నిండు సుడితో ఉండడంతో గేదె మరణం స్థానికులను కలచివేసింది. ఈ ఘటన చూసిన గ్రామానికి చెందిన గేదెల కాపరి తాడేపుస్వములు సొమ్మసిల్లి పడిపోవడంతో అతనిని వైద్యం కోసం హాస్పిటల్ తరలించారు. ఘటన జరిగిన వెంటనే బస్సు డ్రైవర్ బస్సు దూకి తరాలయ్యారు. బాధితులకి న్యాయం చేయాలని కోరుతూ గ్రామస్తులు ప్రధాన రహదారిపై ఆందోళన కార్యక్రమం చేపట్టారు. సంఘటన స్థలానికి చేరుకున్న మోటకొండూర్ ఎస్సై అశోక్ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు....

## రోడ్డు వెడల్పులో ఉపాధి కోల్పోతున్న కార్మికులు

కార్మికుల ఉపాధిని దెబ్బతిసే అధికారులు ఆలోచన

విరామించుకోవాలి:దుంపల రంజిత్ సీఐటీయు జిల్లా కార్యదర్శి




**బెల్లంపల్లి ననవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి పట్టణంలోని పాత బస్టాండ్ నుండి శిశుమందిర్ పాఠశాల వరకు రోడ్డు వెడల్పులో భాగంగా ఇరువైపుల ఉన్న దుకాణలను అధికారులు తొలగిస్తామన్నారు.ఈ సందర్బంగా అబ్బోజు రమణ దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రోడ్డు వెడల్పులో దుకాణ సముదాయాల్లో పనిచేసే కార్మికులను సందర్శించి వారితో మాట్లాడటం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బెల్లంపల్లి మున్సిపల్ అధికారులు రోడ్డు వెడల్పులో ఉపాధి కోల్పోతున్న కార్మికుల జీవన ఉపాధి గురించి కూడా ఆలోచించాలి.అభివృద్ధి పేరుతో కార్మికుల జీవనోపాధిని దెబ్బతీయాడం సరైనది కాదన్నారు. వెంటనే కూల్చివేతలను నిలిపివేయాలన్నారు.ఈ కార్యక్రమంలో చల్లూరి దేవదాస్ సిఐటియు మండల కన్వీనర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు...

## యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించని ముఖ్యమంత్రి

స్వామి వారి ఆలయం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పట్టింపు లేదు....

ఆదాయానికి గండిపడుతున్న స్పందించని ముఖ్యమంత్రి....

స్వామివారి ఆలయం పై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మానుకోవాలి....

బిఆర్ఎస్ పార్టీ డిమాండ్...

**యాదగిరిగుట్ట నవంబర్ 9. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి ఏడాది గడిచిన ఆలయ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య ఆరోపించారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఏడాది ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్వామివారి దర్శనానికి వచ్చి, ఆలయ అధికారులతో సమీక్షలు నిర్వహించి, పెండింగ్ పనులపై నివేదిక కోరిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 100 కోట్ల నిధులు ఇస్తానని ప్రకటించి, నేటికీ ఆలయ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంపై ఆయన తప్పుపట్టారు. రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి కేసీఆర్ 1300 కోట్ల ప్రభుత్వ ఖజానాతో స్వామివారి ఆలయాన్ని ప్రపంచమే అబ్బుర పడేవిధంగా పునర్నిర్మిస్తే, ప్రస్తుత ముఖ్యమంత్రి మాత్రం ఆలయాన్ని కనీసం పట్టించుకోకపోవడం సమంజసం కాదని అన్నారు. ఆలయ కొండ కింద షాపింగ్ కాంప్లెక్స్ లలో పెండింగ్ పనులను పూర్తి చేసి, టెండర్లు వేస్తే స్వామివారి ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వానికి ఆలయ అభివృద్ధిని పెంచే ఆలోచన లేకపోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. కొండపైన స్వామివారి కల్యాణ మండపం, సంగీత మండపాలతో పాటు ఇంకా నిర్మించాల్సిన భవనాలు ఉన్న, రేవంత్ రెడ్డి ఉసెత్తడం లేదని ఆరోపించారు. బాలయ్య పరిసర ప్రాంతాలలో మరింత అభివృద్ధి జరిగి, ఇక్కడి ప్రాంతం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలకు భిన్నంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే అనుచరులు కొండపైన అడ్డదారిన కాంట్రాక్టులు చేజిక్కించుకొని భక్తులను పీడించుకుంటున్నారని విమర్శించారు. స్వామివారి ఆలయాన్ని వ్యాపార సంస్థగా మార్చి, డబ్బులు దండుకునే పని చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుతం గుట్టపైన భిన్నమైన వాతావరణం అలుముకుందని చెప్పారు. కాంట్రాక్టర్ల వద్ద అధికారులు లంచాలకు ఎగబడ్డారని తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీల పేరిట పిఆర్వోలుగా చలామణి అవుతున్న పదిమంది పి ఆర్ ఓ లు దర్శనాల దందాలు చేస్తూ రోజుకు 100లు దండుకుంటున్నారని ఆరోపించారు. శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారు అత్యంత శక్తివంతమైన దేవుడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే తో సహా ఆలయ ఆదాయాన్ని దోచుకుంటున్న ఎవర్ని వదిలిపెట్టరని, అంతకంత మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. స్వామివారి ఆలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో త్వరలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఆలయ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటినుండి నేటి వరకు కొండపైన జరిగిన అవినీతిపై త్వరలో కరపత్రాలు విడుదల చేస్తామని చెప్పారు. ఊరుల పాదయాత్ర నిర్వహించి, యాదగిరిగుట్ట ఆలయ కొండపై జరుగుతున్న అవినీతిని ప్రజలకు వివరిస్తామని చెప్పారు. పుట్టినరోజు సందర్భంగా మోసి ప్రక్షాళ చేస్తానని భీమలింగం ఆలయం వద్ద పూజలు నిర్వహించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పాపట్ల నరహరి, కార్యదర్శులు పేరబోయిన సత్యనారాయణ, ఆర్రె శ్రీధర్, నాయకులు మాటూరి బాలయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు....

## కోహ్యాన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ కుటుంబ సభ్యుల కార్తీక వనభోజనాల సందడి



**సూర్యాపేట, నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట పట్టణ పరిధిలో గల కోహ్యాన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్, సూర్యాపేట యూనిట్ వారి ఆధ్వర్యంలో కంపెనీలో పనిచేస్తున్న అధికారులు, కార్మికులు, వర్కర్స్, వారి కుటుంబ సభ్యులందరూ ఆదివారం నాడు కార్తీక వనభోజనాల కార్యక్రమం కంపెనీ పరిసర ప్రాంతంలో అంగరంగ వైభోగంగా నిర్వహించుకున్నారు. స్వాగత తోరణాలతో, సెల్ఫీ పాయింట్లతో, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆకాశమంత పందిరిలా ఉన్న వనంలో కంపెనీలో విధులు నిర్వహిస్తున్న చిన్న, పెద్ద తేడా లేకుండా తారతమ్య బేధాలు పక్కనపెట్టి కోహ్యాన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం, కార్తీక వనభోజనాల రూపేనా ఘనంగా నిర్వహించటం జరిగినది. వివిధ రకాలైన ఆటపాటలు, చిన్నపిల్లల డ్యాన్సులు, మహిళల నృత్యాలు, యూత్ పాటల డ్యాన్స్ లతో చిన్న పెద్ద మహిళలు అనే వయో, అధికార బేధం లేకుండా అందరూ కలిసిమెలిసి ఆనందోత్సవాల నడుమ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించుకున్నారు. వివిధ రకాలైన శాకఫల వంటలు, పలు రకాల వంటలతో పసందైన, రుచికరమైన విందు భోజనాలు ఏర్పాటు చేసుకొని ఆహ్లాదకరంగా ఆనందంగా అందరూ సంపంక్తి భోజనాలు ఆరగించినారు.. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పైలా శంకర్ అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన యూనిటీ హెడ్ ఎం రమేష్ బాబు మాట్లాడుతూ ఈ వనభోజనం కార్యక్రమానికి పచ్చని వాతావరణంలో హాజరైన ఉద్యోగుల కుటుంబాలను చూస్తే ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. వన భోజనం విశిష్టత, గురించి ఉద్యోగ కుటుంబాలకు రోడ్డు భద్రత, ఆరోగ్య భద్రత, మరియు సంక్షేమం ఉద్యోగుల ఐక్యత గురించి అవగాహన కల్పిస్తూ ఆయన ప్రసంగించారు. కార్మికుల తో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఉద్యోగుల కుటుంబాలతో కలిసి సంపంక్తి భోజనం చేశారు. ముగింపుగా కార్తీక వనభోజనాలను దిగ్విజయంగా విజయవంతం చేసినందుకు నిర్వాహకులకు, కార్యక్రమం మొదలు సక్సెస్ అయ్యేంతవరకు శ్రమలో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరికి మరియు మా ఆహ్వానాన్ని స్వీకరించి పిలవగానే విచ్చేసిన అతిధులకు, కోహ్యాన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ కుటుంబ సభ్యులందరికీ ప్రతి ఒక్కరికి కోహ్యాన్స్ యాజమాన్యం తరఫున ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖలధిపతులు పీజే రాయుడు, ఎం వి రమణ, ఆర్ వి రమణ, రమణారెడ్డి, సాయికుమార్, సిహెచ్ నరేష్, డి సైదులు, మరియు కంపెనీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించని ముఖ్యమంత్రి

స్వామి వారి ఆలయం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పట్టింపు లేదు....

ఆదాయానికి గండిపడుతున్న స్పందించని ముఖ్యమంత్రి....

స్వామివారి ఆలయం పై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మానుకోవాలి....

బిఆర్ఎస్ పార్టీ డిమాండ్...



**యాదగిరిగుట్ట నవంబర్ 9. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి ఏడాది గడిచిన ఆలయ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య ఆరోపించారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఏడాది ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్వామివారి దర్శనానికి వచ్చి, ఆలయ అధికారులతో సమీక్షలు నిర్వహించి, పెండింగ్ పనులపై నివేదిక కోరిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 100 కోట్ల నిధులు ఇస్తానని ప్రకటించి, నేటికీ ఆలయ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంపై ఆయన తప్పుపట్టారు. రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి కేసీఆర్ 1300 కోట్ల ప్రభుత్వ ఖజానాతో స్వామివారి ఆలయాన్ని ప్రపంచమే అబ్బుర పడేవిధంగా పునర్నిర్మిస్తే, ప్రస్తుత ముఖ్యమంత్రి మాత్రం ఆలయాన్ని కనీసం పట్టించుకోకపోవడం సమంజసం కాదని అన్నారు. ఆలయ కొండ కింద షాపింగ్ కాంప్లెక్స్ లలో పెండింగ్ పనులను పూర్తి చేసి, టెండర్లు వేస్తే స్వామివారి ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వానికి ఆలయ అభివృద్ధిని పెంచే ఆలోచన లేకపోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. కొండపైన స్వామివారి కల్యాణ మండపం, సంగీత మండపాలతో పాటు ఇంకా నిర్మించాల్సిన భవనాలు ఉన్న, రేవంత్ రెడ్డి ఉసెత్తడం లేదని ఆరోపించారు. బాలయ్య పరిసర ప్రాంతాలలో మరింత అభివృద్ధి జరిగి, ఇక్కడి ప్రాంతం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలకు భిన్నంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే అనుచరులు కొండపైన అడ్డదారిన కాంట్రాక్టులు చేజిక్కించుకొని భక్తులను పీడించుకుంటున్నారని విమర్శించారు. స్వామివారి ఆలయాన్ని వ్యాపార సంస్థగా మార్చి, డబ్బులు దండుకునే పని చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుతం గుట్టపైన భిన్నమైన వాతావరణం అలుముకుందని చెప్పారు. కాంట్రాక్టర్ల వద్ద అధికారులు లంచాలకు ఎగబడ్డారని తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీల పేరిట పిఆర్వోలుగా చలామణి అవుతున్న పదిమంది పి ఆర్ ఓ లు దర్శనాల దందాలు చేస్తూ రోజుకు 100లు దండుకుంటున్నారని ఆరోపించారు. శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారు అత్యంత శక్తివంతమైన దేవుడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే తో సహా ఆలయ ఆదాయాన్ని దోచుకుంటున్న ఎవర్ని వదిలిపెట్టరని, అంతకంత మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. స్వామివారి ఆలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో త్వరలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఆలయ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటినుండి నేటి వరకు కొండపైన జరిగిన అవినీతిపై త్వరలో కరపత్రాలు విడుదల చేస్తామని చెప్పారు. ఊరుల పాదయాత్ర నిర్వహించి, యాదగిరిగుట్ట ఆలయ కొండపై జరుగుతున్న అవినీతిని ప్రజలకు వివరిస్తామని చెప్పారు. పుట్టినరోజు సందర్భంగా మోసి ప్రక్షాళ చేస్తానని భీమలింగం ఆలయం వద్ద పూజలు నిర్వహించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పాపట్ల నరహరి, కార్యదర్శులు పేరబోయిన సత్యనారాయణ, ఆర్రె శ్రీధర్, నాయకులు మాటూరి బాలయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు....

## దోపిడీ వ్యవస్థను మరింత పటిష్టం చేయడమే పాలక ప్రభుత్వాల లక్ష్యం







ప్రజలను నిత్యం పేదరికం, దారిద్యంలోకి దింపడమే ప్రభుత్వ విధానాలు...

దోపిడీ వ్యవస్థను కూల్చి, అన్ని రకాల దోపిడీ, పీడనల నుండి విముక్తి కలిగించాలి....

పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ.....

**ఆలేరు నవంబర్ 9. (అఖండభూమి న్యూస్):** ప్రస్తుత దోపిడీ వ్యవస్థను అధికణాల పాటు పదిలంగా ఉంచడం, ప్రజలను నిరంతరం పూడించడం, పేదరికం, దారిద్యం, అసమానతలతో అణచివేసేందుకు గురి చేయడమే పాలక ప్రభుత్వాల ప్రధాన లక్ష్యం అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ కార్యాలయంలో న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై, పార్టీ నాయకులతో కలిసి చంద్ర పుల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు ప్రత్యామ్నాయ విప్లవమైన స్పష్టం చేశారు. విప్లవ రాజకీయాల వైపు ప్రజలను సమీకరించి, విముక్తి పోరాటాలను తీవ్రతను చేయడమే ప్రధాన లక్ష్యంగా పెంచుకొని, ప్రస్తుత దోపిడీ వ్యవస్థ పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, ప్రజలను చైతన్యవంతులు చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చంద్ర పుల్లారెడ్డి భారత విప్ల ఉద్యమంలో బలమైన విప్లవ ప్రజా పోరాటాలను నిర్మించాలని గుర్తు చేశారు. ప్రజలను భూస్వామ్య, తందారులకు వ్యతిరేకంగా సంఘటితపరుస్తూ, దొమ్మే వానికి భూమి దక్కాలనే నినాదంతో ప్రతిఘటన పోరాటాలను ముందుకు తీసుకువెళ్లారని చెప్పారు. 1964, 67 నుండి పాలకవర్గాలకు ఊడిగం చేస్తే పార్లమెంటరీ పంథాను చేపట్టిన సిపిఐ, సిపిఎం రివిజనిస్ట్, నయా రీజనెస్ట్ రాజకీయాలను ఎండగట్టి, ప్రత్యంగి విప్లవబంధం చేపట్టిన కమ్యూనిస్టు విప్లవకారులు అని కొనియాడారు. నక్సల్ బరి, శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రాంతంలో అనేక చారిత్రాత్మక రైతాంగ, ఆదివాసి పోరాటాలను నిర్మించి, లక్షలాది ఎకరాల భూములను ప్రజలకు అందించిన గొప్ప నాయకులు చంద్ర పుల్లారెడ్డి అని అన్నారు. ప్రజా పోరాటంలో ఎంతోమంది మెడికల్ లాంటి విప్లవ వీరులు, వీర కిశోరాలు రాజ్యం చేతిలో, శత్రుదాడులలో అసువులు బాసారని తెలిపారు. అమరవీరుల కలలను నిజం చేసేందుకు ప్రజా పోరాటాలను మరింత ముందుకు తీసుకువెళ్లి, నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆర్ సీత, జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, ఉపాధ్యక్షులు చీరబోయిన రాజయ్య, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్, నాయకులు మామిడాల బాల మల్లేష్, టంగుటూరు తాజా మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, నాయకులు చీరబోయిన కొమురయ్య, ఇక్కిరి శ్రీనివాస్, పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు పద్మ శశిరేఖ, డివిజన్ నాయకులు కొమ్మిడి లత, మాలోత్ మోతిలాల్, ఒగ్గ మల్లయ్య, ఎలగందుల సిద్ధులు, ఆర్ ఉదయ్, వంగాల మధుసూదన్ రెడ్డి, చింతపింది సత్యనారాయణ, చీరబోయిన బాలయ్య, పంజాల మురళి, బుషె శ్రీశైలం, ఊరడి రామచంద్రు, గడ్డం మంకయ్య, కళ్ళెపు చంద్రయ్య, నరసింహులు, సుంచు రాములు, సిద్ధంకి నరసయ్య, కోల సోములు, బుడిగె ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు....

## కన్నెపెల్లి,తాండూర్ మండలాల్లో పర్యటించిన టీఆర్పీ నాయకులు



టీఆర్పీ పార్టీలో చేరిన తాండూర్ యువకుడు విద్యా వేత్త బుద్దార్థి స్వామి..

పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ..

**బెల్లంపల్లి నవంబర్ 09(అఖండ భూమి న్యూస్):** ఆదివారం ప్రజా చైతన్య యాత్రలో బాగంగా బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నెపల్లి మండలంలోని గ్రామాలను పార్టీ నాయకులు పర్యటించారు.అందులో భాగంగా నెన్నెల మండల కేంద్రం లోని కుశ్నపల్లి గ్రామంలోని అతి పురాతనమైన శంకరుని ఆలయాన్ని దర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన నీరటి అంజన్న తండ్రి మోహన్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని నింపారు.వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కన్నెపెల్లి మండలంలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.బీసీ ఉద్యమానికి ఆకర్షతులైన తాండూర్ మండలానికి చెందిన విద్యావేత్త బుద్దార్థి స్వామినీ జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లతీఫ్, పడాల శివతేజ, సాయి కుమార్,పులుగం రాజేందర్,చాపిడి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు...

# ఆయా పాఠశాలలను సందర్శించిన మండల విద్యాశాఖ అధికారి

## అఖండ భూమి కథనానికి స్పందించిన మండల విద్యాశాఖ.










అనంతగిరిలో గురువుల విచిత్ర ఆట.



గ్రామస్తులు,విద్యాకమిటీ సభ్యులతో మాట,మంతి!

విధులకు డుమ్మా కొడితే క్రమం శిక్షణ చర్యలు తప్పవు:-

కె.బాలాజీ, మండల విద్యా శాఖ అధికారి-1

**అల్లూరి జిల్లా,అనంతగిరి, నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలం పినకోట కాంప్లెక్స్ పరిధిలో గల బుడ్డి గరువు, మద్రేబు, దాయర్తి ,చింతలపాలెం పాఠశాలలపై అఖండ భూమి దినపత్రికలో వచ్చిన కథనంపై స్పందించిన మండల విద్యాశాఖ అధికారి కె.బాలాజీ. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో గల పాఠశాలలకు నేరుగా వెళ్లి గ్రామస్తులతో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులతో ముఖాముఖి మాట్లాడుతూ .. ఆయా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల పనితీరుపై ఆరా తీయగా.. గ్రామస్తులు ఆయా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారని గ్రామస్తులు వివరణ ఇచ్చి ఉన్నారు. విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. పనిచేసే ఉపాధ్యాయులపై ఇటువంటి అభియోగం చేయడం సరికాదన్నారు. అలాగే విధులకు గైరాహాజరయ్యే ఉపాధ్యాయులపై తప్పక చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ల యాజమాన్య కమిటీ, గ్రామస్తులు ఫిర్యాదు మేరకు పనిచేయని ఉపాధ్యాయులపై వెంటనే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# భవిష్యత్తు పర్యాటకానిదే లండన్ లో ఇండియన్ హై కమిషన్ ఏర్పాటు చేసిన హైటీ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



ఏపీకి రండి.. పర్యాటక ప్రదేశాలు సందర్శించి పర్యాటక, ఆతిధ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఇన్వెస్టర్లకు ఆహ్వానం.. భరోసా కల్పించే బాధ్యత తీసుకుంటామని హామీ

లండన్ లో ముగిసిన మంత్రి కందుల దుర్గేష్ పర్యటన

**రాజమహేంద్రవరం నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** భవిష్యత్తు అంతా పర్యాటకానిదే అని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. లండన్ లో వరల్డ్ ట్రావెల్ మార్కెట్ -2025 ప్రదర్శన ముగిసిన అనంతరం ఇండియన్ హై కమిషన్ ఏర్పాటు చేసిన హైటీ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ప్రసంగించారు. డబ్ల్యూటీఎం ప్రదర్శనలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఇది రాష్ట్ర పర్యాటకానికి విస్తృత ప్రచారం కల్పించేందుకు మంచి వేదికగా ఉపయోగపడిందని తెలిపారు. ఈ సందర్భంగా డబ్ల్యూటీఎం సదస్సుకు వచ్చిన అంతర్జాతీయ పర్యాటక ప్రతినిధులను మంత్రి కందుల దుర్గేష్ ఏపీకి ఆహ్వానించారు. ఏపీ పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఉందని, నూతన పర్యాటక పాలసీని విడుదల చేశామని తెలుపుతూ ఏపీకి రండి... స్థానిక పర్యాటక ప్రదేశాలను సందర్శించండి.. పర్యాటక, ఆతిధ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టి ఏపీ పర్యాటక అభివృద్ధికి దోహదపడండి అని మంత్రి కందుల దుర్గేష్ ఇన్వెస్టర్లను కోరారు.. రాష్ట్రాభివృద్ధిలో పర్యాటక రంగం గేమ్ చేంజర్ అని, ఈ క్రమంలో ఏపీ పర్యాటకాభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర సహకారం మెండుగా ఉందన్నారు. కమ్యూనిజం, సోషలిజం, క్యాపిటలిజం కంటే టూరిజానికే భవిష్యత్తు ఉందని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. 15 నెలల కాలంలో తాము రూ.12 వేల కోట్ల పర్యాటక పెట్టుబడులు ఆకర్షించామని వెల్లడించారు. ఎకో, అడ్వెంచర్, బీచ్ టూరిజంలలో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని, అంతేగాక వెల్ నెస్ సెంటర్స్, ఆయుర్వేద కేంద్రాలకు ఆంధ్రప్రదేశ్ అణువైన ప్రదేశం అని తెలిపారు. ఎకో టూరిజం పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని పేర్కొన్నారు. పర్యాటక ప్రాజెక్టులకు విద్యుత్ సబ్సిడీలు, ఇతర ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, టూరిజంలో ఏపీ దేశానికి మోడల్‌గా మారడంతో పాటు నంబర్ వన్ గా నిలవాలన్నదే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. విభిన్న జాతుల, మతాల, సంస్కృతుల సమ్మేళనం భారతదేశం అని మంత్రి దుర్గేష్ అన్నారు. ఐకమత్యమే తమ బలమని




చెబుతూ భారత్ మాతాకీ జై అని నినదించారు. ఈ సందర్భంగా వికసిక్ భారత్ లక్ష్యం దిశగా తాము అడుగులు వేస్తున్నామని తెలిపారు. మంత్రి కందుల దుర్గేష్ మూడు రోజుల లండన్ పర్యటన ముగియడంతో ఏపీకి తిరుగు ప్రయాణం అవుతారు.

# బిజెపి జెండాను ఆవిష్కరించిన ఆవిష్కరించిన రాష్ట్ర నాయకులు గాదె శ్రీనివాసరావు





**అనకాపల్లి జిల్లా నాచూరు మండలం నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల గునుపూడి గ్రామంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ నాతవరం మండలం కిసాన్ మోర్చా అధ్యక్షులు వేముల సూర్యనారాయణ మూర్తి అనే సూరిబాబు ఏర్పాటుచేసిన భారతీయ జనతా పార్టీ దిమ్మ జెండాను రాష్ట్ర నాయకులు గాదె శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్త ఇంటిపై జెండా ఎగరవేయాలని ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండా తెమ్మని ఎగరవేయాలని జాతీయ సమైక్యత కోసం పనిచేయాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి వివరించాలని స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు పోటీ చేసే విధంగా గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అడిగారుల సతీష్ నాతవరం మండలం బిజెపి మండల అధ్యక్షులు సబి కుమారస్వామి గవిరెడ్డి త్రినాథ్ మురళి స్వామి లాలం వెంకటరమణారావు మాజీ మండల అధ్యక్షులు సీనియర్ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఇంట స్వదేశీ ఇంటింటా స్వదేశీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర నాయకులు గాదె శ్రీనివాసరావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల గునుపూడి గ్రామంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పిలుపుమేరకు ఆదివారం నాతవరం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సబి కుమారస్వామి ఆధ్వర్యంలో ప్రతి ఇంట స్వదేశీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు గాదె శ్రీనివాసరావు మరియు వేముల సూర్యనారాయణ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జెండా దిమ్మను ఆవిష్కరించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట స్వదేశీ ఇంటింటా స్వదేశీ అను కార్యక్రమాన్ని గునుపూడి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కర్లు ఇచ్చి దాని గురించి వివరించడం జరుగుతుంది అని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేసే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అడిగర్ల సతీష్ సూర్యనారాయణ శివాజీ మురళి బాపిరాజు గవిరెడ్డి త్రినాధం స్వామి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమం చేశారు

# శ్రీశైలం లోసాంస్కృతిక కార్యక్రమాలు










**శ్రీశైలం నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగావాయు కూచిపూడి నృత్యాలయం, రాజమండ్రి వారిచే సంప్రదాయనృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, మహాగణపతిం,భో.శంభో శివశంభో, నమశ్శివాయతే, శివాష్టకం, తదితర గీతాలకు, అష్టకాలకు అలేఖ్య, వెంకటధనలక్ష్మి, మోహన ప్రవల్లిక, హేమలత, ఈశ్వరి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. రెండవ కార్యక్రమములో భాగంగా లక్ష్మీశ్రీనివాస నృత్యాలయం, రాజమండ్రి వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో సిద్ధివినాయక, శివుడు పరవశమున, శివశివ శంకరా, తాండవనృత్యం,ఓం నమశ్శివాయ తదితర గీతాలకు తరుణి, తేజస్విని, దివ్యపద్మ నందిని,కావ్యశ్రీ, పల్లవి,దేదీప్యతదితరులు నృత్య ప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# జువ్విరేవుల వాటర్ ఫాల్స్ కు మార్గం సుగమం.




**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం పరిధిలో ఉన్న చింతవాణిపాలెం గ్రామం శివారు జువ్విరేవుల కు వెళ్ళే మార్గం మధ్యలో ఉన్న వాటర్ ఫాల్స్ కు వెళ్ళే టూరిస్టు లకు కొయ్యూరు గ్రామ యిటు మార్గం సుగమం చేశారు. దీంతో ఏంతో అందమైన చూడ చక్కగా ఉన్న ఏ వాటర్ ఫాల్స్ కు తగిన మార్గం తెలియక ఇబ్బంది పడుతున్న పలువురు టూరిస్టు లకు కొయ్యూరు యూత్ లాలం రాజశేఖర్, సూరబోయిన చిన్ని, సూరెడ్డి నరసింహమూర్తి, తదితర బృందం కలిసి సూదూరం నుంచి ఈ వాటర్ ఫాల్స్ జలపాతం సందర్శనకు వచ్చి ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో వీరికి మార్గం సుగమం చేశారు. అంతే కాకుండా ఆ వాటర్ ఫాల్స్ కు వెళ్ళే దారిలో ఒక దారి బోర్డు కల్పించి వెళ్ళే వారందరికి మార్గం కల్పించారు. ధింతో ఆయా యూత్ కు పర్యాటకులు అభినందనలు తెలియజేసారు.

# ఎన్ డి ఆర్ ఆధ్వర్యంలో పుల్లారెడ్డి వర్ధంతి....




**ఆలేరు నవంబర్ 9. (అఖండభూమి న్యూస్):** భూమికోసం, భుక్తి కోసం, దేశ విముక్తి కోసం పోరాడిన చంద్ర పుల్లారెడ్డి దేశ ప్రజల విముక్తి కోసం ప్రతిఘటన పోరాటమే మార్గం అని నమ్మి ఆచరణలో అనేకమందికి ఆదర్శప్రాయంగా నిలిచారని పిఓడబ్ల్యు రాష్ట్ర కన్వీనర్ పంగ వరలక్ష్మి అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ ఎన్డిఆర్ కార్యాలయంలో చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు జన్నే మల్లేష్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఆమె మాట్లాడుతూ రివిజనిజం, నయా రివిజనిజం విధానాలను ఓడించి, 14 రాష్ట్రాలలో పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. నిరంతరం ప్రజా విముక్తి పోరాటాలను నడిపిస్తూ, ఎందరికో ఆదర్శంగా నిలిచిన ఆయన మన నుండి దూరమై 41 సంవత్సరాలు గడిచిన ఆయన మనకు అందించిన సమసమాజా నిర్మాణం నిరంతరం మన వెన్నంటి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు అంజయ్య, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు రవి, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కోలా అనిత, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కే రాజయ్య, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు నాగరాజు, పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు టి శ్రావణ్, నాయకులు పి సునీల్, నాయకులు జానీ మియా, బి వెంకటేష్, పి సాయిలు, టి ప్రవీణ్, ఏ రాములు, కే చంద్రయ్య, విజయ, తదితరులు పాల్గొన్నారు....

# సిఐటియు నూతన కమిటీ ఎన్నిక....








**రామన్నపేట నవంబర్ 9. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో జరిగిన సిఐటియు జిల్లా నాలుగో మహాసభలో జిల్లా నూతన అధ్యక్షులుగా కోమటిరెడ్డి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులుగా దాసరి పాండు, దోనూరి నర్సిరెడ్డి, మాయ కృష్ణ, సుబ్బురు సత్యనారాయణ, నకిరేకంటి రాము, ప్రధాన కార్యదర్శిగా కల్లూరి మల్లేశం, సహాయ కార్యదర్శులుగా గొరిగే సోములు, తుర్కపల్లి సురేందర్, సిలువేరు రామకుమారి, పొట్ట యాదమ్మ, చెక్క రమేష్, పళ్ళ గణపతి రెడ్డి, కోశాధికారిగా ఎండి పాషాతో పాటు 44 మంది సభ్యులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మహాసభకు జిల్లా నుండి 300 మంది కార్మిక వర్గ ప్రతినిధులు పాల్గొన్నట్లు తెలిపారు. మహాసభలలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, పలు తీర్మానాలను రూపొందించి, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించామని తెలిపారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి, అమలు చేయాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మహాసభ ప్రభుత్వానికి సూచించింది. జిల్లాలో డీసీఎల్, ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్, పీఎఫ్ కార్యాలయాలను మంజూరు చేయాలని డిమాండ్ చేసింది. 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమలకు వేతన సవరణ చేసి, నూతన మోటార్ వాహన చట్టం 2019 ని రద్దు చేయాలని కోరింది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రైవేటు బీమా కంపెనీలకు ఇవ్వద్దని సూచించింది. స్కీం వర్కర్లకు కనీస వేతనం అమలు చేసి, పని వత్తిడిని తగ్గించాలని డిమాండ్ చేసింది. భవిష్యత్తులో కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటాల నిర్వహించి, కార్మికులకు అండగా ఉంటామని నూతన కార్యవర్గం హామీ ఇచ్చింది.....

# ప్రజలను చైతన్య పరిచే వేదిక ప్రజా నాట్యమండలి

బెల్లంపల్లిలో విస్తృత సమావేశంలో మాట్లాడుతున్న ఆనంద్ రాష్ట్ర అధ్యక్షులు



**బెల్లంపల్లి నవంబర్ 09(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సిఐటియు కార్యాలయం ఆదివారం జరిగిన ప్రజాన్యాటమండలి మంచిర్యాల జిల్లా సమావేశం గూమాస అశోక్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనంద్ అనంతరం అయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలను కష్టాల పాలు అవుతున్నారని,కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని దినికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.పైళ్ల ఆశయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ..దేశంలోనే ప్రజలు విద్యర్థులు యువత కార్మికులు రైతులు వృత్తి రంగాల పనిచేసే కార్మికులకు కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాల వల్ల ఆర్థికంగా, సామజికంగా నష్టపోతున్నారు.ఈ సమావేశంలో అబ్బోజు రమణ దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,చల్లురి దేవదాసు,సుధాకర్, తిరుపతి కిషన్ రాజేశం బాపు ఉమారాణి,సరిత జిలాని,ప్రసాద్, మనోహర్,జి బాపు,యండి జీలనీ,రాజేశం,ఆశయ్య,ఉమా రాణి,సరిత,సజీవన్,పి.కిషన్ ,తదితరలు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం ఖాయం....

టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి జోష్యం....



**ఆలేరు నవంబర్ 9. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహి ల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ గెలుపు ఖాయం అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్రెడ్డి జోష్యం చెప్పారు. ఆదివారం నాడు జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఆయన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఇతర ఎమ్మెల్యేలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నవీన్ యాదవ్ గెలుపు కోసం దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనసమర్ధనా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సత్యప్రభ





**ప్రత్తిపాడు నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** కార్తీక మాసం సందర్భంగా కాకినాడలో రూరల్ శాసనసభ్యులు శ్రీ పంతం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వరపుల సత్య ప్రభ రాజా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ హిందూవులకు అత్యంత పవిత్రమైన కార్తీకమాసములో ఏర్పాటుచేసిన వన సమారాధన లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను.. ఆ సర్వేశ్వరుని ఆశీస్సులు తన నియోజకవర్గ ప్రజలకు ఉండాలని కోరుకున్నట్లుగా ఎమ్మెల్యే సత్యప్రభ ఈ సందర్భంగా తెలిపారు

## మధుమేహం - ఊబకాయం వున్న భారత్యులను అమెరికాకు రానీయం అనే ట్రంప్ ప్రకటన హాస్యాస్పదం



**రాజమహేంద్రవరం నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** అమెరికా అధ్యక్షులు ట్రంప్ కు మోదీ ఎందుకు భయపడుతున్నట్లు ..భారత్ లో జరిగిన ఈ వి ఎమ్ ల మోసాలకు , మోదీ గెలుపుకు ట్రంప్ సహాయం ఏమైనా వుందా ! మధుమేహం - ఊబకాయం వున్న భారత్యులను అమెరికాకు రానీయం అనే ట్రంప్ ప్రకటన హాస్యాస్పదం . 140 కోట్లు పై భడి వున్న భారతీయులు అమెరికా ఆహార ఉత్పత్తులను ఒక్కసారి వద్దు అనుకుంటే అమెరికా పరిస్థితి ఏమిటో ట్రంప్ ఉహించుకోవాలి .. భారతీయ సైన్యం త్యాగాలను సైతం ట్రంప్ ఖాతా లో వేసుకుంటున్నా మోదీ మౌనం కు కారణాలు తెలియటం లేదు . ఎందుకు భయపడుతున్నారో అర్థం కావటం లేదు . అసలు మోదీ ని భారతీయ ప్రజలే ఎన్నుకున్నారా ! ట్రంప్ ఆశీస్సులు గెలిపించాయా ! అనే సందేహాలు భారతీయులను వెంటాడుతున్నాయి . ఎమేడా శ్రీనివాస్ , రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ..

## సూర్యచంద్ర వెజిటేబుల్స్ ఆధ్వర్యంలో భవ్యంగా వనసమరాధన వేడుకలు





**గోకవరం,నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా కార్తీక మాసం పవిత్ర సందర్భంగా గోకవరం మండలం పరిధిలోని రామన్నపాలెం వెంకటాపురం మధ్య ఉన్న సుందరమైన మామిడి తోట ప్రాంతంలో సూర్యచంద్ర వెజిటేబుల్స్ వారు భవ్యంగా వనసమరాధన కార్యక్రమంను నిర్వహించారు. ప్రకృతికి సన్నిహితంగా సాగిన ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పచ్చని పంట పొలాల మధ్య కుటుంబాల మధ్య స్నేహం, ప్రేమ, అనుబంధం నిండిన వాతావరణంలో ఈ వేడుక విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వంటకాలలో ప్రత్యేకంగా వివిధ రకాల కూరగాయల వంటకాలు సిద్ధం చేయగా, భోజనాలు రుచికరంగా అందించారు. సుమారు 500 మంది ఈ వనసమరాధనలో పాల్గొని ఆనందంగా భోజనం చేశారు. చుట్టుపక్కల మండలాల నుండి కూడా కుటుంబ సభ్యులు, స్నేహితులు హాజరయ్యారు. గత ఐదు సంవత్సరాలుగా ఈ వనసమరాధన కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తూ వస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం సజావుగా, ఆనంద వాతావరణంలో జరగగా, పాల్గొన్న వారంతా ఈ విశిష్ట కార్యక్రమానికి ఆనందం వ్యక్తం చేశారు.

## అగ్నిమాపక సిబ్బంది చొరవతో తప్పిన పెను ప్రమాదం



**తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** రాజమహేంద్రవరం గోకవరం బస్టాండ్ ఎదురుగా ఉన్న భారత్ పెట్రోల్ బంకు వద్ద అగ్నిప్రమాదం ఆయిల్ ట్యాంకర్ నుంచి ఆయిల్ దిగుమతి చేస్తుండగా స్వల్ప అగ్నిప్రమాదం బంకు యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే అగ్ని ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది ఈ బంకు సంబంధించి ఫైర్ సేఫ్టీ కనీస అనుమతులు లేనట్లు సమాచారం సమీపంలోనే అగ్నిమాపక శాఖ కార్యాలయం ఉండడంతో తప్పిన పెను ప్రమాదం ఘటన జరగగానే వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసిన ఫైర్ సిబ్బంది

## వెలగా కృష్ణారావుకు డాక్టరేట్ ప్రధానం




**నాతవరం నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్, లక్ష్మీప్రసన్న ఫుడ్ ప్రొడక్ట్స్ పారిశ్రామికవేత్త, పేదల పెన్నిధి, ప్రజా సేవకుడుగా గుర్తింపు పొందిన వెలగా వెంకట కృష్ణారావుకు డాక్టరేట్ వరించింది. నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమాజ సేవ కోసం పేద ప్రజల కోసం అభ్యున్నతిలో కష్టపడుతున్న కృష్ణారావుని సౌత్ ఆఫ్రికాకు చెందిన ఎపికైజో ప్రొఫెటిక్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో వైజాగ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె.జాన్, ప్రొఫెసర్ ఇందిరా చేతుల మీదుగా డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీ నందు ఏర్పాటు చేయడం జరిగింది. కృష్ణారావు గ్రామీణ ప్రాంతాలలో చేసిన సేవలకు హానరబుల్ కోటాలో ఈ డాక్టరేట్ను ప్రధానం చేయడం నర్సీపట్నం నియోజకవర్గం ప్రజలు వ్యాపారస్తులు ఈ వివిధ సంఘాలు, ప్రజలు, నాయకులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంపన బోయిన ఎర్రయ్య, కడితి నూకరాజు, పల్లా కిషోర్, దార్ల గోపి, బత్తిన తాతీలు తదితరులు పాల్గొన్నారు.

## 14 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్





**కాకినాడ జిల్లా జగ్గంపేట ననవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** అస్థానిక రావులమ్మ నగర్ లోని టీడీపీ కార్యాలయంలో, నియోజకవర్గానికి చెందిన 14 కుటుంబాలకు రూ. 7 లక్షల 11వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఆదివారం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట మండలంలోని ఐదు కుటుంబాలకు, గండేపల్లి మండలం లోని నాలుగు కుటుంబాలకు, గోకవరం మండలంలోని నాలుగు కుటుంబాలకు, కిర్లంపూడి మండలంలోని ఒక్క కుటుంబానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశామని వివిధ రకాల అనారోగ్యాలతో బాధపడుతూ, ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి నిజమైన వరంగా నిలుస్తోందని తెలిపారు. ముఖ్యంగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పార్టీలకతీతంగా అందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించేందుకు పనిచేస్తూ ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లి అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు తీసుకువస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జీను మణి బాబు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, రేఖ బుల్లి రాజు, బాదంపూడి ప్రకాష్, గల్లా శ్రీను, ముసిరెడ్డి శ్రీనివాస్, చింతల రామకృష్ణ, కందుల జమీలు, చిట్యాల బాబ్జి, చిట్యాల అప్పారావు, గుడివాడ రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి అమ్మవార్లపల్లకీ ఉత్సవం







**శ్రీశైలం నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణంకోసం దేవస్థానం శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తుంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా సర్కారి సేవగా, జరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## నాలుగేళ్ల బాలుడికి ప్రమాదం... చలించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి

### - మెరుగైన వైద్యం కోసం ట్రస్టు నుంచి ఆర్థిక సహాయం





**రాజమహేంద్రవరం నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ప్రమాదవశాత్తు జరిగిన ఘటనలో తీవ్రంగా గాయపడిన నాలుగేళ్ల బాలుడి పరిస్థితి చూసి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చలించారు. స్థానిక 3వ డివిజన్ సుబ్బారావు పేటకు చెందిన బి యశ్వంత్ అనే నాలుగేళ్ల బాలుడు ఆడుకుంటూ పొరపాటున వేడి నీలల్లో పడ్డారు. దీంతో అతడి శరీరం బొబ్బలెక్కి తీవ్రంగా గాయపడింది. దీంతో అతడి తల్లిదండ్రులు వైద్యం దానవాయిపేటలోని శ్రీ హాస్పటల్కు తీసుకువెళ్లగా సదరు విషయాన్ని ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆ బాబును పరామర్శించి అతడి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. బాలుడి పరిస్థితి అలాగే ఆర్థికంగా వెనుకబడిన వారిని చూసి చల్లించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు. అలాగే ఆ బాలుడి వైద్యం కోసం అయ్యే ఖర్చంతా తామే తమ భవానీ చారిటబుల్ ట్రస్టు తరపున భరిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఆ బాలుడికి వైద్యం కోసం అయిన రూ.30,000 వైద్య ఖర్చును ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ఇచ్చిన హామీ మేరకు బాలుడికి ఆర్థిక సహాకారం అందించడం జరిగిందన్నారు. తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా ఇప్పటికే వేలాది మంది పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించడం, పేదలకు వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహకారం అందించడం జరిగిందన్నారు. తమ ట్రస్టు తరపున భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను ఇలానే కొనసాగిస్తామన్నారు.

## సీనియర్ నాయకులు సోము వీర్రాజు



విశ్వసనీయత విలువలకు మారు పేరు....

కానీ కూటమి ప్రభావమా మీ వాఖ్యలు....

మద్యం సిండికేట్, ఇసుక సిండికేట్,స్థానిక శాసనసభ్యుల అనుచరుల భూ కబ్జాలపై మీ మౌనమేల?

ప్రజలకు కీడు చేసే అంశాలపై మీ లాంటి మేధావుల మౌనం సమాజానికి ప్రమాదం కాదా ?

చాలా బాధాకరం తమరి మాటలు బి మాజీ ఎంపీ భరత్




**రాజమహేంద్రవరం నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** ఎమ్మెల్సీ సోము వీర్రాజు గారంటే నాకెప్పుడూ గౌరవమే. వయసుకెన్నా గౌరవం ఇవ్వాలి కదా అని ఆయన ఇటీవల ఒక మీటింగ్ లో చేసిన వ్యాఖ్యలు నన్ను బాధించాయి. పెద్దలపట్ల నేను ఎప్పుడు గౌరవంగానే ఉంటా. ముఖ్యంగా సోము వీర్రాజు గారంటే ప్రత్యేకం అనే చెప్పాలి. ఎందుకంటే ఒకే పార్టీలో నాలుగు దశాబ్దాలకు పైబడి ఆయన తన పార్టీలో కానీ ప్రభుత్వంలో కానీ పదవి ఉన్నా లేకపోయినా నిబద్ధతతో క్రమశిక్షణతో తన రాజకీయ ప్రయాణం కొనసాగిస్తూ వస్తున్నారు. మాలాంటి యువ రాజకీయ నాయకులకు ఇది ఎంతో స్ఫూర్తి. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పదవుల కోసం నమ్మిన పార్టీనే నట్టేట ముంచి జంప్ అయ్యే ఈ రోజుల్లో మీలా ఒక సిద్ధాంతానికి ఒక పార్టీకి కట్టుబడి పనిచేసేవారికి ఎప్పుడు ప్రజల్లో కానీ నాయకుల్లో కానీ గౌరవం ఎప్పుడు ఉంటుంది. నాకు అదే మీ విషయంలో ఉంది. ఇక తారకరామా నగర్ సమస్యలపై మీరు నా దృష్టికి తెచ్చినప్పుడు నేను కమిషనర్ తో కలిసి పర్యటించి అక్కడికక్కడే సమస్యలకు చెక్ పెట్టాలన్న ఆలోచనతో ఆ రోజు చెప్పడం జరిగింది. రాజకీయం కోసమే అయితే మీతో పర్యటించి ప్రచారం చేసుకోవడం తో సరిపెట్టుకోవొచ్చు. కానీ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుల స్థానంలో మీరు ఎంపీ మరియు ప్రతిపక్ష పార్టీ చీఫ్ విప్ స్థానం లో ఉన్న నేను అధికారులు లేకుండా వెళితే పలువురు పలు రకాలుగా అంటారని ఉద్దేశ్యం తో అలా చెప్పడం జరిగింది తప్ప ఇంకో ఉద్దేశ్యం కాదు అని మీరు గమనించగలరు. కానీ అప్పుడు మా ప్రభుత్వం అన్ని వ్యవస్థలను గౌరవించేది. అందువల్ల ప్రజాప్రతినిధిగా మన దృష్టికి వచ్చిన విషయాలు అధికారులకు చెప్పడం ఆ తరువాత వారు పర్యటించి పనులు చేయించడం జరిగేవి. దీనికి చాలా సమయం పడుతుందనే ఉద్దేశ్యంతోనే నేను ముగ్గురు కలిసి పర్యటించాలని వెంటనే అక్కడ సమస్యలకు మోక్షం కలుగుతుందని నమ్మి అలా చెప్పడం జరిగింది తప్ప మిమల్ని నొప్పించాలన్న ఆలోచన లేదు. విలువలకు విశ్వసనీయతకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తిత్వం నాది......ఇది తమరు గమనించగలరు.

**మోరంపూడి ఫ్లై ఓవర్ పై మీ వ్యాఖ్యలు ఆశ్చర్యకరం...**

కూటమి ప్రభుత్వంలో ఉన్నారు కనుక మీరు ఈ వ్యాఖ్యలు చేశారని నేను భావిస్తున్నా. మోరంపూడి ఫ్లై ఓవర్ గతంలో మంజూరు అయ్యిందని దానికి భరత్ రామ్ గొప్పేమి లేదనడం ఆత్మద్రోహమే. ఎందుకంటే మీరన్నట్లు 2019 కి ముందు కేంద్రమంత్రి నితిన్ గడ్కరి వర్చ్యువల్ ఎపి లో కొన్ని పనులకు శ్రీకారం చుట్టిన మాట వాస్తవమే. అయితే అవేమి గ్రౌండ్ కాలేదు. మా పార్టీ అధికారంలోకి వచ్చాకే వెనక్కి పోయిన రాజమండ్రి మోరంపూడి ఫ్లై ఓవర్ పనులను తిరిగి మంజూరు చేయించుకోవడం మా స్థలంలో నిర్మాణ సామాగ్రి పెట్టి మరీ దగ్గరుండి పర్యవేక్షిస్తూ పనులు వేగంగా జరిగేలా చూడటం ప్రజలందరికి తెలుసు. అది ప్రారంభించే లోపు ఎన్నికలు రావడం... సర్వీస్ రోడ్లు, లైటింగ్ వంటి వాటిపై దృష్టిపెట్టడం వదిలి గడ్కరీ శిలాఫలకం ధ్వంసం ప్రథమ కర్తవ్యం గా భావించడం వీడియోల సాక్షిగా జనం చూశారు. అంతా ఛీ అనడంతో ఆ శిలాఫలకం పునః ప్రతిష్ట చేసిన నిర్వాకం అందరికి తెలుసు. నా పాత్రే లేనప్పుడు ఆ శిలాఫలకం ధ్వంసం దేనికి తిరిగి పెట్టడం దేనికి అని ప్రశ్నిస్తున్నా ? అలాగే ఆ శిలాఫలకం వేసినా వేయకపోయినా ప్రజల హృదయాల్లో చిత్తశుద్ధితో ఆ పై వంతెన నిర్మాణం ఎవరి వలన జరిగిందో ప్రజల హృదయాలలో నిలిచిపోయే వుంది. ఎందుకంటే వీటితోపాటు మంజూరు అయిన ఏ ప్రాజెక్ట్ ఇప్పటికి పూర్తికాకపోవడం ఈ వంతెన మాత్రమే పూర్తికావడమే నా నిబద్ధతకు నిలువుటద్దం. అది పక్కన పెడితే క్రెడిట్ నాకేదో దక్కుతుందని కూటమి లో ఉన్నాం కాబట్టి ఏదో మాట్లాడి అనుకుని మీలాంటి వారు అసత్యాలు వల్లే వేస్తే నేటితరం రాజకీయాలను మరింత భ్రష్టు పట్టించేవారు అవుతారన్నది నా ఆవేదన. అలాగే మీ మూడు పార్టీలు వంతెన ప్రారంభం కోసం చేసిన హడావిడి ముగిసి రెండేళ్ళు దగ్గర పడుతుంది మరి ఇప్పటికి సర్వీస్ రోడ్లు, లైటింగ్ సమస్యలకు శిలాఫలకం ధ్వంసకర్త ఎందుకు ప్రజలకోసం చిత్తశుద్ధితో దృష్టిపెట్టి వాటిని పూర్తి చేయలేకపోయారో మీరే చెప్పాలి. నేటికీ ఆ సమస్యలు అలాగే ఉండటానికి కారణం ఎవరు ? విజ్ఞులైన మీరే ఇప్పటికైనా ఇలాంటి విమర్శలు మాని సర్వీస్ రోడ్లు లైటింగ్ ఏర్పాటు చేసి అందరి అభినందనలు స్వీకరించాలని నా విన్నపం. కొందరు చెప్పే తప్పుడు మాటలకు మీలాంటి సుదీర్ఘ రాజకీయ వేత్తలు నమ్మి మాట్లాడినా నిజం ఎప్పుడు నిప్పులాంటిదే అని నమస్కరిస్తూ అలాగే జొన్నాడ ఫ్లై ఓవర్ పనులు ఎందుకు ఆగిపోయాయి మీ కూటమి ప్రభుత్వంలో చెప్పగలరా! ఇద్దరు శాసన సభ్యులు, ఒక శాసనమండలి సభ్యులు, ఒక మంత్రి ఒక పార్లమెంట్ సభ్యులు ఇంత మంది ఉండి ఏమి చేసారు..... సార్ శిలాఫలకం ధ్వంసం మళ్లీ పునర్నిర్మాణం పై మీ స్పందనే లేకుండా పోయింది ఎందుకు ? ఇది మంచి సంప్రదాయమా ? పోతే ఇప్పుడు సర్వీస్ రోడ్లు, లైటింగ్ ఏర్పాట్లు మీ ముందున్న తక్షణ కర్తవ్యం. వేలాదిగా ప్రజలు ఉపయోగించే జాతీయ రహదారి అంశం ఇది . నిత్యం ప్రమాదాలకు కేంద్రంగా మారకుండా చూడండి. తారకరామ నగర్ ఒక్కటే కాదు నగరంలో అనేక ప్రాంతాల్లో దయనీయ పరిస్థితులు ఉన్నాయి . దయచేసి వాటిపై కూడా దృష్టి పెట్టి పరిష్కారం చూపాలని విజ్ఞప్తి.

## అంగరంగ వైభవంగా జగ్గంపేట కాపు సంఘం వన సమారాధన మహోత్సవం



హాజరైన ఎంపీ, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు వివిధ పార్టీల ప్రతినిధులు

కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్ పది లక్షలు గ్రాంట్ ప్రకటన, జగ్గంపేట ఎమ్మెల్యే సొంత నిధులతో భోజనశాల, వంటగది, వాచ్ మ్యాన్ రూమ్ నిర్మాణం



**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు మీసాల చిన్నబాబు ఆధ్వర్యంలో కాపు వన భోజన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట పరిసర ప్రాంతాల నుంచి 5,000 మంది కాపు కుటుంబాల నుంచి హాజరై ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటపాటలతో వనభోజనాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ, ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్ కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, మాజీ మంత్రులు చిక్కాల రామచంద్రరావు, తోట నరసింహం, మాజీ ఎమ్మెల్యేలు జ్యోతుల చంటిబాబు, తోట త్రిమూర్తులు, వరుపుల సుబ్బారావు, వంగా గీత, పర్వత పూర్ణచంద్ర ప్రసాద్, పెండెం దొరబాబు , కాకినాడ మాజీ మేయర్ నాగిరెడ్డి చంద్రకళ దీప్తి, జగ్గంపేట జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, అరుణాచల మాధవి, కాపు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల కాపు నాయకులు, హాజరై ముందుగా ఉసిరి చెట్టుకు పూజలు చేశారు. అనంతరం చిన్నారుల కూచిపూడి నాట్యాలతో ఆహుతులను అలరించారు. అనంతరం అరుణాచల మాధవి తన ప్రవచనాలతో పరమశింపజేశారు. జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ క్విజ్ పోటీల ద్వారా సేకరించిన లక్ష 14 వేల రూపాయలు కాపు సంక్షేమానికి ఉపయోగించాలని సంఘ అధ్యక్షులు మీసాల చిన్నబాబు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కాపు సామాజిక భవనానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా 10 లక్షలు గ్రాంటు అందిస్తానని ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎంతటి చక్కని కార్యక్రమాన్ని రూపొందించిన జగ్గంపేట కాపు సంక్షేమ సంఘాన్ని అభినందిస్తున్నానని అన్నారు. కాపు సామాజిక భవనానికి అన్ని రకాల ఫంక్షన్ లు నిర్వహించాలంటే భోజనశాల, వంటగది, వాచ్ మ్యాన్ రూము అవసరమని వీటిని తన సొంత నిధులతో తన తండ్రి జ్యోతుల నాగేశ్వరరావు గారి పేరు తొందర్లోనే నిర్మాణం చేపడతానని అన్నారు. అదేవిధంగా 10 అతిధి రూములు, నిర్మించేందుకు దాతలు ముందుకు వస్తే వారి పేర్లు మీద నిర్మించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల మణి, తోట సునీత, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, జీను పెద్ద రాంబాబు, బండారు రాజా, మారిశెట్టి భద్రం, దవులూరి ఈశ్వరరావు, మారిశెట్టి రాధా, తోలేటి సూర్యనారాయణ, తులా నరసింహారావు, కురుమళ్ళ నాగేశ్వరరావు, రాయి సాయి, అంగజాల బ్రహ్మాజీరావు, మసకపల్లి భైరవ స్వామి పుర్రె సూరన్న, తోట బుచ్చిరాజు , సూరపరెడ్డి నరేష్, గేడ్డమూరి బాబ్జి, మారిశెట్టి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆత్మ గౌరవం భగవాన్ బిర్సా ముండా



బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి,పాంగి మత్స్య కొండ బాబు




**పెదబయలు, నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** గిరిజనుల ఆత్మ గౌరవం భగవాన్ బిర్సా ముండా అని బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు అన్నారు, ఆదివారం గలగండ పంచాయతీ ఈదులపుట్టు గ్రామంలో ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమం, వైజాగ్ వాలింటర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన స్వాతంత్ర సమర యోధుడు, భగవాన్ బిర్సా ముండా జయంతి కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు, అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య భారత దేశ ఉద్యమం లో 25 ఏళ్ళకే దేశం కోసం ప్రాణాలు అర్పించిన గిరిజన పోరాట స్వాతంత్ర్య సమర యోధుడు భగవాన్ బిర్సా ముండా అన్నారు, చదువుపేరుతో మిషనరీ పాఠశాలలు చేస్తున్న కుయుక్తుల నుంచి బయటకు వచ్చి ఆంగ్లెయులకు వ్యతిరేకం పోరాడేందుకు గిరిజనులను ఏకం చేసిన ఘనత భగవాన్ బిర్సా ముండాధీ అని అన్నారు, జార?ండ్ రాష్ట్రం లో సామాన్య నిరుపేద గిరిజన కుటుంబంలో పుట్టిన భగవాన్ బిర్సా ముండా జయంతి నీ నరేంద్ర మోదీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం జనజాతీయ గౌరవ దివాస్ గా ప్రకటించి గిరిజనుల పోరాట స్ఫూర్తినీ, గౌరవాన్నీ ప్రపంచానికి చాటి చెప్పిందనీ అన్నారు,అయన పేరుతో గిరిజన గ్రామాల అభివృద్ధికి పలు పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు, ఈనెల 16 న పాడేరు లో జరిగే జన జాతి గౌరవ దివాస్ (భగవాన్ బిర్సా ముండా జయంతి ) బహిరంగ సభ లో గిరిజనులు అందరూ పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు, అనంతరం వైజాగ్ వాలింటర్స్ ఆధ్వర్యంలో గిరిజనులకు దుస్తులు, పిల్లలకు ఆటవస్తువులు పంపిణి చేశారు, ఈ కార్యక్రమంలో వనవాసి కళ్యాణ్ ఆశ్రమం జిల్లా సంఘటన కార్యదర్శి గణేష్,వనవసికళ్యాణ్ ఆశ్రమం ప్రతినిధులు సింకి రాజు, చిట్టి బాబు, వైజాగ్ వాలింటర్స్ ప్రతినిధులు శివ కుమార్,నర్సింగ్, తేజస్విని సుశాంత్,గుణ, స్వామి వర్ధన్ గిరిజనులు పాల్గొన్నారు.

# "స్వామియే శరణమయ్యప్ప!" నినాదాలతో మారుమోగిన

# గోకవరం ౧ సీఎండీ లే అవుట్‌లో వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ









**కంబాల శ్రీనివాసరావు, పద్మావతి దేవి దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన భక్తి ఘనోత్సవం**

**వేలాదిగా తరలివచ్చిన అయ్యప్ప భక్తులు, గురుస్వాములు ౧ ఆధ్యాత్మికతతో కళకళలాడిన గోకవరం**

**గోకవరం, నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లో స్వామియే శరణమయ్యప్ప!" నినాదాలతో గోకవరం పట్టణం ఆధ్యాత్మిక ఉత్సాహంతో మారుమోగింది. తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్ ప్రాంగణం భక్తి తరంగాలతో నిండిపోయింది. విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, ఆయన సతీమణి పద్మావతి దేవి గంగారత్నం దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించబడింది.

**విద్యుత్ కాంతులు, బాణాసంచా వెలుగుల్లో భక్తి రాగం**

శనివారం రాత్రి భక్తుల హర్షధ్వానాల మధ్య భారీ మండపం ఏర్పాటుచేసి, విద్యుత్ కాంతులతో మెరిసిపోయే వేదిక, ఆకాశాన్ని తాకే బాణాసంచా కాల్పులతో ఆ ప్రాంగణం దేవాలయ వాతావరణాన్ని సంతరించుకుంది.

**భక్తజన సమూహం ఊరేగింపుతో ఆరంభం**

తొలుత కంబాల శ్రీనివాసరావు అయ్యప్ప స్వామి, వినాయక విగ్రహాలను తలపై పెట్టుకొని భక్తి ఊరేగింపుగా ప్రాంగణానికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన గురు స్వాములను పూలమాలలతో సత్కరించి ఆరాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**గురు స్వాముల సమక్షంలో ఘనంగా పూజా కార్యక్రమం**

డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కుమార్ గురు స్వామి సమక్షంలో జరిగిన పూజా కార్యక్రమంలో వేద మంత్రాల నినాదాలు మారుమోగాయి. రంపచోడవరం, గోకవరం, సమీప గ్రామాల నుంచి వేలాదిగా వచ్చిన అయ్యప్ప స్వాములు, గురు స్వాములు భక్తి మునిగిపోయారు. సాంప్రదాయాలకు అంకితభావంతో ౧ కంబాల శ్రీనివాసరావు సందేశం ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, మన ఆచారాలు, సాంప్రదాయాలు మన సంస్కృతికి పునాది. వాటిని కాపాడుతూ భక్తి మార్గంలో ముందుకు సాగాలి," అని అన్నారు. ఈ ఏడాది పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగిందని, కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పాల్గొన్నవారుజి రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, మహిళా భక్తులు, యువత, గ్రామస్తులు, సేవకులు, గురుస్వాములు భక్తి పరవశంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాతా-శిశు మరణాలపై నిర్లక్ష్యం

# సహించం ఆదివాసి సంక్షేమ పరిషత్ హెచ్చరిక





**రంపచోడవరం ఏరియా ఆసుపత్రి వైద్య నిర్లక్ష్యంపై మండిపడిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను**

**స్పందించని అధికారులపై ఆగ్రహం ౧ సోమవారం 'స్పందన' కార్యక్రమాన్ని ముట్టడించనున్న ఆదివాసి నాయకులు**

**రంపచోడవరం, నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం లో ఏజెన్సీ ప్రాంత ప్రజల ప్రాణాలు అధికారులకు లెక్క కాకుండా పోతున్నాయని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను తీవ్రంగా విమర్శించారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో గర్భిణీలు నవ్వుతూ ప్రవేశించి, డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా శవాలుగా బయటకు రావడం సర్వసాధారణమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నెలకోసారి మాతా-శిశు మరణం సంభవిస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు నిశ్శబ్దంగా ఉండటం దారుణమని ఆయన మండిపడ్డారు. "మీ నిర్లక్ష్యంతో ఆదివాసి బిడ్డలు చనిపోతుంటే చేతులు ముడుచుకొని కూర్చోవాలా?" అని ప్రశ్నించారు.

**ఎమ్మెల్యే స్పందించాలి %–% కుంజ శ్రీను**

ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యే అధికారంలో ఉన్నప్పటికీ, ఏరియా ఆసుపత్రిలో జరుగుతున్న ఈ నిర్లక్ష్యాన్ని అరికట్టడంలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోకపోవడం, ప్రజాప్రాణాలతో ఆటలాడడం అంగీకారమేమీ కాదన్నారు.

**వైద్య సిబ్బంది పనితీరుపై తీవ్ర విమర్శలు**

రంపచోడవరం ఆసుపత్రిలో 24 గంటల డ్యూటీలు సరిగ్గా లేకపోవడం, ఎమర్జెన్సీ సమయంలో డాక్టర్లు అందుబాటులో లేకపోవడం, నర్సులు చేతులెత్తేయడం సాధారణమైందని చెప్పారు. ఉద్యోగం పేరుతో కొందరు వైద్యులు హాజరు నమోదు చేసి వెళ్లిపోతున్నారని ఆయన ఆరోపించారు.

**బాపనమ్మ మృతి ౧ నిర్లక్ష్యానికి నిదర్శనం**

గత నెల నరసాపురం గ్రామానికి చెందిన కోటం బాపనమ్మను 10 రోజులపాటు ఆసుపత్రిలో ఉంచినా, ప్రసవ సమయానికి వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ఆమె, ఆమె శిశువు మృతి చెందారని వివరించారు. ఈ ఘటనలో పాల్గొన్న సిబ్బందిపై క్రిమినల్ కేసులు మరియు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్పందించని అధికారులపై ముట్టడి హెచ్చరిక ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి స్పందన రాకపోవడంతో, సోమవారం జరిగే ఐటిడిఏ 'స్పందన' కార్యక్రమాన్ని ముట్టడించబోతున్నామని ఆయన హెచ్చరించారు. "మా న్యాయబద్ధమైన ఉద్యమాన్ని అణచివేయాలనే ప్రయత్నం చేస్తే ప్రతిఘటన తీవ్రంగా ఉంటుంది," అని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న వారు: ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు, డివిజన్ అధ్యక్షులు మోడిద నూకరాజు, ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, కారు అరుణ్ కుమారి, కంగారు అబ్బాయి దొర, చోడి ఏడుకొండలరావు దొర, కలుముల ప్రసాద్ దొర తదితర జిల్లా, డివిజన్ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్ధమానంలో జీవించు ఆనందాన్ని అనుభవించు

మనిషి వర్ధమానంలో జీవిస్తూ దక్కిన అవకాశాలనుఅనుభవిస్తూ జీవించడంలోనే ఆనందం ఉంది మనిషి కోరికలు పుట్ట కోరికల సాధన కొరకు కృషి చేస్తూ ఉంటాడు ఆదాయం కోసం ఉద్యోగ వ్యాపార బాధ్యతలు నిర్వహిస్తూ ఆఫీసులో వ్యాపారక్షేత్రంలో ఉదయం వెళ్లినప్పటి నుండి సాయంత్రం ఎప్పుడవుతుందా అని ఎదురుచూస్తూ చేసే పనులపై దృష్టి పెట్టకుండా కబుర్లతో కాలం గడిపి ఉత్పాదకతను దెబ్బతీస్తున్నాడుజి ఆదివారం ఎప్పుడు అవుతుందా ఎప్పుడు మిత్రులతో ఎంజాయ్ చేద్దామా అని వీకెండ్ ప్లాన్స్ రూపొందిస్తాడు దానికోసం వారమంతా గడుపుతాడు కొత్త ఏడాదిలోనైనా జీవితంలో మార్పులు వస్తాయా అని ఆలోచిస్తాడు వినూత్నంగా ఆలోచించడు కొత్త జీవితాన్ని ఆశిస్తాడువచ్చే ఏడాది కోసం ఇప్పటినుండే కలలు కంటూ చేసే పనులను వాయిదావేస్తాడు సాకులు వెతకడం పనులు వాయిదావేయడం ప్రస్తుత క్షణాలను ఆస్వాదించడం మాని అందమైన రేపటి కోసం ప్రస్తుత కాలాన్ని వెలుబుచ్చుతాడు మనిషి వర్ధమానంలో జీవిస్తే ప్రశాంతత ప్రగతి పురోగతి సిద్ధిస్తుంది భవిష్యత్తు గురించి ఊహించి భయాలకు చోటిచ్చి ప్రస్తుత బాధ్యతల నుండి తప్పుకోవడం తిరోగమనానికి దారితీస్తుంది మనిషి జీవితంలో ఓడిపోవడానికి అనేక కారణాలు ఉంటాయి కానీ అదే మనిషి గెలవడానికి మాత్రం ఒకే ఒక కారణం ఉంటుంది అదే శ్రమించడం "శ్రమయేవ జయతే " నినాదం కాకుండా మనిషి జీవన శైలి కావాలి శ్రమను నమ్ముకున్నవారు చరిత్రలో ఓడిపోలేదు ఇతరులకు స్ఫూర్తిగా నిలిచారు మనిషి దక్కని వాటికోసం దిక్కులు చూస్తూ చింతించకు దక్కిన అవకాశాలను అనుభవిస్తూ జీవించడంలోనే ఉన్నది ఆనందం ఆనందం మార్కెట్లో కొంటే దొరకదు ఆనందానికి స్థానం మనసేనన్న విషయాన్ని మనిషి మరిచిపోయాడుజి పోలికలతో పోటీతో ఆందోళన ఆజ్యం పోస్తున్నాడుజి మానవత్వాన్ని మరిచి మోసం కుట్రలకు కుయుక్తులకుజి పాల్పడి సమస్యల సుడి గుండంలో చిక్కుకు పోతున్నాడు మనిషి ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి రేపు వెళ్ళవచ్చు ఆనందంలో మాట ఇవ్వద్దు కోపంతో సమాధానం చెప్పొద్దు దుఃఖములో నిర్ణయంతీసుకోవద్దు ఈ3 విషయాల్లో జాగ్రత్తగా ఉన్నవారు చరిత్రలో ఇబ్బందులు ఎదుర్కొన్న ఆధారాలు లేవు మనజీవితం మనచేతుల్లోనే ఉంటుంది మన ఆలోచనలు చేసే పనులు మనం నివసించే సమాజం వాతావరణం మన వైఖరి మన సుఖ ౧ మూలముఎవరో వస్తారని ఎదురు చూడకుండాఎవరికి వారే స్వశక్తితో స్వయం ప్రకాశంగా వెలుగాలి ఇతరుల జీవితంలో మార్పులు తెచ్చే సారథులుగా ఎదగాలి సంస్కరణ సంస్కారం సంకల్పం సౌభ్రాతృత్వ సంఘీభావాన్ని పెంచాలి సమాజములో పంచాలి భవిష్యత్ గురించి భయాన్ని వీడాలి ప్రస్తుత పరిస్థితులకు కర్త ఖర్మ క్రియలకు మనమే బాధ్యులమై మెరుగైన నవ భారత నిర్మాణానికి నడుంబిగించాలి నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం కరీంనగర్ 9440245771



# ఈ నెల 11వ తేదీన జిల్లాలో పలు ప్రాజెక్టులకు వర్చువల్ గా

# శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న ముఖ్యమంత్రి

**తగిన ఏర్పాట్లు చేయండి**

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు, నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్) :** ఈ నెల 11వ తేదీన జిల్లాలో పలు ప్రాజెక్టులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని, తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఈ అంశంపై జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, పరిశ్రమల శాఖ అధికారి, ఎయిర్పోర్ట్ డైరెక్టర్, టూరిజం అధికారి తదితరులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు జిల్లాలో ఏపిఐఐసి, ఎయిర్పోర్ట్, టూరిజం కు సంబంధించిన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారన్నారు. కార్యక్రమాలను చేయనున్నారని కలెక్టర్ పేర్కొన్నారు..ఆయా ప్రాంతాల్లో శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ టూరిజం, ఏపిఐఐసి, ఎయిర్పోర్ట్ అధికారులను ఆదేశించారు..ఈ ప్రాజెక్టుల్లో ఒక చోట ముఖ్యమంత్రి నేరుగా సంబంధిత లబ్దిదారులు, స్టేక్ హోల్డర్స్ తో మాట్లాడనున్నారని, అందుకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.



ప్రోటోకాల్ ప్రకారం అందరినీ ఆహ్వానించే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఈ కార్యక్రమాలు సజావుగా జరిగే విధంగా సమన్వయం చేసుకోవాలని కర్నూలు, పత్తికొండ, ఆదోని ఆర్డిఓ లను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు..ప్రతి చోట లబ్ధిదారులు, సంబంధితులు పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు..శిలా ఫలకాలు, ఇంటర్నెట్ కనెక్షన్, ఎల్ ఈడి స్క్రీన్స్, లైవ్ స్ట్రీమింగ్, ముఖ్యమంత్రి లబ్ధిదారులతో మాట్లాడేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని కర్నూలు, పత్తికొండ, ఆదోని ఆర్డీవోలు, టూరిజం, ఏపిఐఐసి, ఎయిర్పోర్ట్ , సమాచార శాఖ ఉపసంచాలకులు, జిల్లా ఇన్ఫర్మాటిక్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, ఆదోని ఆర్డీవో అజయ్ కుమార్, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, ఏపిఐఐసి జెడ్ ఎం మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిత్తులాట బస పై పోలీసుల దాడి. 15 బైక్ లు సీజ్

**జి.మాడుగుల, నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని లువ్వసింగి పంచాయతీ కేంద్రంలో జోరుగా సాగుతున్నా చిత్తులాట స్థావరంపై జి.మాడుగుల సి ఐ శ్రీనివాస్ అధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో సుమారు 15 ద్విచక్ర వాహనాలు సీజ్ చేశారు. ఎక్కడైనా పేకాట,కోడిపందాలు ఎవరైనా నిర్వహిస్తే చర్యలు తప్పవని సి ఐ హెచ్చరించారు. శనివారం సాయంత్రం నేరుగా సిబ్బంది తో స్థావరం పై దాడి చేసి 15 బైకులను పట్టుకున్నారు. అసాంఘిక కార్యక్రమాలు వైపు ఎవరు వేళ వద్దని ఆయన హెచ్చరించారు

# ఘనంగా శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆరుద్ర పూజ



**కాట్రేనికోన నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** చెయ్యేరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారికి కార్తీక మాసం పరమశివుని ఆరుద్ర నక్షత్రం సందర్భంగా విశేషం గా పూజాకార్యక్రమాలను నడింపల్లి సూర్యనారాయణ రాజు శ్రీమతి సుభద్ర దంపతులు ఆకొండి మహేష్ శర్మ ఆధ్వర్యంలో 15 మంది ఋత్విక్కులు తో ముందుగా విఘ్నేశ్వర పూజ, మహాన్యాసం 18 రకాల విశేష ద్రవ్యాలతో అభిషేకాలు.. మహా లింగార్చన.. శతసహస్ర బిల్వ దళాలతో పత్రి పూజా ఉమాదేవి అమ్మవారికి కుంకుమార్చన..జ్యోతిర్లింగార్చన.. చతుర్వేద స్వస్తి.. నీరాజన మంత్రపుష్పాలు.. ఆశీర్వచనాలు.. పండిత సత్కారం.. నిర్వహించారు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు..

# గడపగడపకు ధర్మ ప్రచారం

**వారాహి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ అరుణానంద స్వామీజీ చే ప్రచారం కొయ్యూరు: అల్లూరి జిల్లా**





**నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ గడపగడపకు ధర్మ ప్రచార కార్యక్రమాన్ని ఈనెల 10 న మండలంలో ప్రారంభించనున్నట్లు ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ తెలిపారు. శ్రీ విద్యా ఉపాసకులు పారాహి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ అరుణానంద స్వామి ఈ నెల 10 సోమవారం ఉదయం 10 గంటలకు కొయ్యూరు మండలం నడింపాలెం పంచాయతీ నల్లగొండ గ్రామం నుండి గడపగడపకు ధర్మ ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించడం ఉన్నట్లు తెలిపారు. పెదమాకవరం పంచాయతీ కత్తిరాలలోది పెదమాకవరం గ్రామాల్లోని ఎలిమెంటరీ పాఠశాలలను సందర్శించి విద్యార్థిని విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు బిస్కెట్లను స్వామీజీ చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు కనపర్తి పంచాయతీ చుట్టుపంద గ్రామంలో రామాలయంలో దీపారాధన కార్యక్రమాలు నిర్వహించి గృహ దర్శనానంతరం శాంతిదుర్గం ఆలయంలో లక్ష్మీ గణపతి మృత్యుంజయ హోమాన్ని అరుణానంద స్వామీజీ నిర్వహించినట్లు తెలిపారు. 11 న రామనాపల్లి పంచాయతీలో గడపగడపకు ధర్మ ప్రచారాన్ని నిర్వహించడంతోపాటు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ప్రసాద్ కోరారు.

# విశ్వశాంతి లోక కళ్యాణం కోసం పాదయాత్ర

**పాకలపాడు గురుదేవులు**

**పీఠాధిపతి శ్రీ రామనంద స్వామి ఆధ్వర్యంలో**




**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** సమాజంలో అన్ని కులాలు మతాలు వారు ఆయురారోగ్యాలతో ఉండాలని పాకలపాడు గురుదేవులు పీఠాధిపతి శ్రీ రామనంద స్వామి ఆధ్వర్యంలో విశ్వశాంతి లోక కళ్యాణం పాదయాత్ర ప్రారంభించారు. చింతపల్లి మండలం కృష్ణాపురం ఆశ్రమం లో శుక్రవారం ప్రారంభమై ఆదివారం నాటికి కొయ్యూరు మండలం చేరుకుంది. ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని ఉద్దేశంతోనే ఈ పాదయాత్ర ప్రారంభించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. దేశంలో ప్రజలు ఏ ఒక్కరికి కష్టాలు బాధలు అనారోగ్యం పులి కాకూడదని ఈ పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. వివిధ హిందూ ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా లో ఆరు మండలాల్లో ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. జిల్లా కేంద్రమైన పాడేరులో ఈనెల 16న జరిగే భగవాన్ బిరస ముండా జయంతి రోజున పాదయాత్ర ముగుస్తుందని తెలిపారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో ధార్మిక సంస్థల ప్రతినిధులు కబుపతి నాగబాబు వనవాసి కళ్యాణ్ ఆశ్రమం జిల్లా మహిళా సభ్యురాలు సుభాషిని వనవాసి కళ్యాణ్ ఆశ్రమం జిల్లా సహకారి దర్శి పోట్టిక జోగిరాజు, నాగేశ్వరరావు, ప్రతాప్ రుద్ర ,సతీష్ శ్రీను పాల్గొన్నారు

# నేడు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి



**తిరుపతి, నవంబర్ 09 (అఖండ భూమి న్యూస్):** విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఈనెల 10వతేదీన ఉదయం 10 నుంచి 12:00 వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ %ఛ% మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యలను ఆయా ప్రాంతాల్లో సాంకేతిక అంశాలను పరిగణలోనికి తీసుకుని సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800425 155333కు కాల్ చేయడం లేదావాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా కూడా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

# ఘనంగా జాతీయ న్యాయ సేవల దినోత్సవం






**కర్నూలు, నవంబర్ 09 (అఖండ భూమి):** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షుడు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి ఆదేశాల మేరకు కార్యదర్శి బి. లీల వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు స్థానిక జిల్లా కోర్టు పరిధిలోని న్యాయ సేవ సదన్‌లో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకట హరినాథ్ మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987 చట్టం 1995 నవంబర్ 9న అమల్లోకి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 39(%ూా%) ప్రకారం ఆర్థిక, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందించడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశమని వివరించారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించడంలో తమ కార్యాలయం ముఖ్యపాత్ర పోషిస్తోందని తెలిపారు. చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద మాట్లాడుతూ మహిళా, శిశు సంక్షేమ శాఖ మరియు లీగల్ సర్వీసెస్ అథారిటీ కలిసి మహిళలు, పిల్లలకు ఉచిత న్యాయ సహాయం అందించడంలో ముందుండి పనిచేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ అనురాధ, ప్యానెల్ లాయర్లు, లా విద్యార్థులు, పారా లీగల్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559